



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 339 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 13 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :339 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 13 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## ఏపీలో 31 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం..

- ఆంధ్రప్రదేశ్‌లో 31 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం
- నామినేటెడ్ పదవులను భర్తీ చేసిన ఎన్డీయే ప్రభుత్వం
- మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలకు కీలక బాధ్యతలు
- వివిధ సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ నియామకాలు
- ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ.. పూర్తి జాబితా విడుదల

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసింది. ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన నేతలకు తగిన గుర్తింపునిస్తూ, వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. ఈ మేరకు 31 మందితో కూడిన

వివరాలు 2లో..

## ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా
# అమరావతి నిర్మాణం జరగాలి

- అమరావతి నిర్మాణంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అధికారులకు దిశానిర్దేశం చేసిన చంద్రబాబు
- గత ప్రభుత్వంలో ఇసుకనూ ఎత్తుకెళ్లారని సీఎంకు కాంట్రాక్టర్ల ఫిర్యాదు
- రైతుల ప్లాట్ల బదిలీ సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామన్న మంత్రి నారాయణ



పెన్ పవర్ డెస్క్:ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్ లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యా యని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు.

### రైతులకు ఇబ్బంది లేని రీతిలో ప్లాట్ల బదిలీ

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం

వివరాలు 2లో..

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేసి మళ్లీ జరపాలి



- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో తీవ్ర అక్రమాలు జరిగాయన్న జగన్
- అధికారాన్ని దుర్వినియోగం చేసి చంద్రబాబు రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణ
- పోలీసులే దగ్గరుండి టీడీపీ దౌర్జన్యాలకు కాపలా కాశారని విమర్శ
- ఈ ఎన్నికలను రద్దు చేసి, కేంద్ర బలగాల పర్యవేక్షణలో తిరిగి నిర్వహించాలని డిమాండ్
- అక్రమాలపై ఆధారాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడి
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఈ రోజు ఒక బ్లాక్ డే అని వ్యాఖ్య

వివరాలు 2లో..

## లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను తీవ్రవాద సంస్థగా ప్రకటించండి

- కార్నీ ప్రభుత్వానికి కన్జర్వేటివ్ పార్టీ లేఖ
- ఈ గ్యాంగ్ సామాన్యులను భయబ్రాంతులకు గురి చేస్తోందని లేఖ
- నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తోందని, కెనడా పౌరులను దోచుకుంటోందని ఆందోళన

వివరాలు 2లో..



## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత
# ప్రజాస్వామ్యం గెలిచింది

- పులివెందులలో 30 ఏళ్లలో తొలిసారి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేశారన్న లోకేశ్
- భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకోవడం ప్రజాస్వామ్యం కాదని హితవు
- ఓటు హక్కు వినియోగించుకున్న పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్



పెన్ పవర్ డెస్క్: పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ జరిగింది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందులలో ఈసారి జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని తెలిపారు. దశాబ్దాల తర్వాత పులివెందుల ప్రజలు ఎలాంటి

వివరాలు 2లో..

## 'కాల్చి పారేస్తా' అన్న పులివెందుల డీఎస్పీపై అంబటి రాంబాబు ఫైర్

- పులివెందుల వైసీపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ కార్యకర్తలకు డీఎస్పీ వార్నింగ్
- పోలీసు ఉద్యోగం ఇచ్చింది ప్రజలను కాల్చిపారేయడానికా? అని ప్రశ్నించిన అంబటి
- చంద్రబాబు, డీఐజీ అండగా ఉన్నారని అహంకారమా? అని మండిపాటు
- ఇది డీఎస్పీ అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్య
- వైసీపీ కార్యకర్తల గుండెలు మండిపోతున్నాయన్న అంబటి

వివరాలు 2లో..



## తీవ్ర ఉద్రిక్తతల నడుమ... ముగిసిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ పోలింగ్

- ఒంటిమిట్ట పోలింగ్ కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత
- జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి సహా నేతలు కేంద్రంలోకి చొరబాటు
- పరిస్థితిని అదుపులోకి తెచ్చిన పోలీసులు, ఆందోళనకారుల చెదరగొట్టారు
- రెండు నియోజకవర్గాల్లోనూ టీడీపీ, వైసీపీ మధ్య హెూరాహెూరీ పోరు



పెన్ పవర్ డెస్క్:వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానా లకు మంగళవారం జరిగిన ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసిం ది. పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. నిర్ణీత సమయానికి క్యూలైన్లలో నిలబడి ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే

వివరాలు 2లో..

## ధోనీ రూ.100 కోట్ల పరువు నష్టం కేసులో కదలిక...
# విచారణకు హైకోర్టు ఆదేశం!

- ధోనీ వేసిన రూ.100 కోట్ల పరువు నష్టం దావాలో కీలక పరిణామం
- పదేళ్ల తర్వాత కేసు విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మద్రాస్ హైకోర్టు
- ధోనీ వాంగ్మూలాన్ని రికార్డు చేసేందుకు అడ్వకేట్ కమిషనర్ నియామకం
- 2013 ఐపీఎల్ బెట్టింగ్ వివాదంపై మీడియా కథనాలపై ఈ దావా
- అక్టోబర్, డిసెంబర్‌లో క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరుకానున్న ధోనీ



పెన్ పవర్ డెస్క్:భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువు నష్టం దావా కేసులో కీలక ముందడుగు పడింది. దాదాపు దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసు విచారణను వేగవంతం చేస్తూ మద్రాస్ హైకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు 2లో..

## గుజరాత్ లోని రిలయన్స్ రిఫైనరీని టార్గెట్ చేస్తాం



- రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామన్న పాక్ ఆర్మీ చీఫ్
- అమెరికా పర్యటనలో జనరల్ అసీమ్ మునీర్ వివాదాస్పద వ్యాఖ్యలు
- ఇది అణు బెదిరింపేనని తీవ్రంగా స్పందించిన భారత విదేశాంగ శాఖ
- ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య పెరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ తన అమెరికా పర్యటనలో భారత్‌పై తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తూ కవ్వింపులకు పాల్పడుతున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్ లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామని

వివరాలు 2లో..

## సైబర్ నేరాల్లో తెలంగాణ టాప్... దేశ సగటు కంటే 10 రెట్లు ఎక్కువ!

- సైబర్ నేరాల్లో దేశంలోనే తెలంగాణకు అగ్రస్థానం
- జాతీయ సగటు కంటే పది రెట్లు అధికంగా క్రైమ్ రేటు
- వెల్లడించిన జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సీఆర్‌బీ)
- జాబితాలో రెండో స్థానంలో నిలిచిన మరో దక్షిణాది రాష్ట్రం కర్ణాటక
- ఏపీలో 4.4 శాతంగా నమోదైన సైబర్ క్రైమ్ రేటు
- నేరాల కట్టడికి కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు



పెన్ పవర్ డెస్క్: సైబర్ నేరాల విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధికంగా అప్రతిష్ఠను మూటగట్టుకుంది. దేశవ్యాప్తంగా నమోదవుతున్న సైబర్ క్రైమ్ రేటుతో పోలిస్తే తెలంగాణలో దాదాపు 10 రెట్లు అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ షాకింగ్ విషయాలను జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) మంగళవారం విడుదల

వివరాలు 2లో..

# పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేసి మళ్లీ జరపాలి

పులివెందుల నియోజకవర్గంలోని ఒక చిన్న జడ్పీటీసీ సీటును లాక్కునేందుకు, రాజంపేటలో మరో చిన్న ఒంటిమిట్ట జడ్పీటీసీ సీటును బలవంతంగా చెరబట్టేందుకు ఒక గూండా మాదిరిగా చంద్రబాబు అరాచకాలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారంటూ వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని రౌడీల రాజ్యం దిశగా నడిపిస్తున్నారని, ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని దుర్వినియోగంచేస్తూ, అధికారులను చెప్పుచేతల్లోకి తీసుకుని, పోలీసులను వాడుకుని, ఈ ఎన్నికను తీవ్రవాదుల మాదిరిగా హైజాక్ చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా గాయపరిచిన ఈరోజు నిజంగా ఒక బ్లాక్ డే అని జగన్ అభివర్ణించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలను రద్దు చేయాలని, కేంద్ర బలగాల ఆధీనంలో తిరిగి ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు.

**పోలీసుల సాయంతో రిగ్గింగ్**

చంద్రబాబు ప్రభుత్వం క్షుద్ర రాజకీయానికి తెరలేపిందని జగన్ విమర్శించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా, పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఓటర్లకు దూరంగా మార్చారని ఆరోపించారు. "నిన్న రాత్రి నుంచే బయట ప్రాంతాలకు చెందిన వందలాది మంది టీడీపీ కార్యకర్తలు గ్రామాల్లోకి చొరబడి, తెల్లవారుజాము నుంచే బూత్‌లను ఆక్రమించుకున్నారు. మా ఏజెంట్లపై, మహిళలపై దాడులు చేసి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి తరిమికొట్టారు. ఓటర్ల నుంచి స్లిప్పులు లాక్కుని దొంగ ఓట్లు వేయించారు," అని జగన్ వివరించారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులే టీడీపీ నేతల అక్రమాలకు దగ్గరుండి కాపలా కాశారని, డీఐజీ కోయ ప్రవీణ్ వంటి అధికారులు ఈ అక్రమాలను ప్రోత్సహించారని ఆయన ఆరోపించారు.

**పాలనలో విఫలమయ్యే ఈ అరాచకాలు**

తన 15 నెలల పాలనలో చంద్రబాబు అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారని, ప్రజల మద్దతు కోల్పోయారనే భయంతోనే ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలను నాశనం చేశారు. విద్యార్థులకు ట్యాబులు, విద్యా దీవెన వంటి పథకాలను రద్దు చేశారు. కరెంట్ ఛార్జీల బాదుడు, ఇసుక, మట్టి, లిక్కర్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. ఇలాంటి పాలన చేస్తున్న చంద్రబాబుకు ప్రజలు ఎందుకు ఓట్లు వేస్తారు? ఆ నమ్మకం లేదు కాబట్టే ఈ అరాచకాలకు దిగారు," అని ఆయన అన్నారు.

**ఎన్నికలు రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలి**

రెండు చిన్న జడ్పీటీసీ స్థానాల కోసం ఇంతగా దిగజారాల్సిన అవసరం ఏముందని జగన్ ప్రశ్నించారు. 2017 నంద్యాల ఉప ఎన్నికలో కూడా ఇలాగే అక్రమాలు చేసి గెలిచినా, ఏడాదిన్నర తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టీడీపీని చిత్తుగా ఓడించారని గుర్తుచేశారు. పులివెందుల ప్రజలు కూడా భవిష్యత్తులో చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ ఎన్నికల అక్రమాలపై తమ వద్ద ఉన్న ఆధారాలతో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ అన్యాయాన్ని నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎడిటర్ వ్యూ

# పవన్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నారా? ఇక క్యాడర్ కు పండగేనా?

జనసేన పార్టీ అధినేత ఇక వేగం పెంచుతున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటి వరకూ ఒక లెక్క. ఈ నాలుగేళ్లు మరొక లెక్క. జమిలి ఎన్నికలు జరిగితే ముందుగానే ఎన్నికలు వస్తాయి. మరోసారి అధికారంలోకి రావాలన్న కసితో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఏడాది కాలంగా తన మంత్రిత్వ శాఖకే పరిమితమవుతూ దానిపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. పెద్దగా పార్టీని కూడా పట్టించుకోలేదు. అదే సమయంలో కాపు సామాజికవర్గానికి కూడా తాను ఎటువంటి ప్రయోజనం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయలేదు. కేవలం తన మంత్రిత్వ శాఖను అర్థం చేసుకునేందుకే ఇంత సమయం పవన్ కల్యాణ్ తీసుకున్నారని చెబుతున్నారు.

**మంత్రిత్వ శాఖపైనే...**

తొలిసారి మంత్రిగా బాధ్యతలను చేపట్టడం అందులో ఫెయిల్ కాకూడదన్న భావనతోనే పవన్ జనానికి, క్యాడర్ కు దూరంగా ఉన్నారంటున్నారు. ఇక హనీమూన్ పీరియడ్ ముగియడంతో పాటు పవన్ పనితీరుపై విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. జనసేన నేతలు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తాము అప్పుల పాలయ్యామని, తమకు కనీసం పదవులు కూడా దక్కడం లేదని, కనీసం తమకు కూటమి పార్టీల్లో గౌరవం కూడా సరిగా దక్కడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. అందుకే పవన్ కల్యాణ్ పై గతంలో విమర్శలు చేస్తే వెంటనే సోషల్ మీడియా ద్వారానో, మీడియా సమావేశాలు పెట్టి ఖండించే వారు. కానీ గత కొద్ది రోజులుగా మాత్రం మౌనంగా ఉంటున్నారు.

**అసలుకే ఎసరు అని...**

ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే నాలుగేళ్లలో పార్టీ బలోపేతం మాట దేవుడెరుగు? అసలుకే ఎసరు వస్తుందని భావించి పవన్ కల్యాణ్ ఇక నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశమవ్వడానికి నిర్ణయించుకున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో కూటమి పార్టీలో కేర్ చేయని నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పర్యటించేందుకు కూడా ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం. తద్వారా అక్కడి నేతల్లో జోష్ నింపడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నేతలకు కూడా పరోక్ష హెచ్చరికలు జారీ చేయవచ్చని భావిస్తున్నారు.

**ఈ ప్రతిపాదనలతో...**

దీంతోపాటు మరో ప్రతిపాదనను కూడా చంద్రబాబు నాయుడు ముందు పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని తెలిసింది. వరసగా అనేక నియోజకవర్గాల నుంచివస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి కూటమి పార్టీల అగ్రనేతల ఉమ్మడి సమావేశం నిర్వహించాలని కూడా చంద్రబాబును కోరనున్నట్లు తెలిసింది. కనీసం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా జనసేన నేతలను కొందరు టీడీపీ నేతలు అడ్డుకుంటుండటంతో అటువంటి విషయాలను కూడా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ఆ నియోజకవర్గాల నేతలను పిలిపించి మాట్లాడాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. మొత్తం మీద పవన్ కల్యాణ్ తన రూటు మార్చి వెళ్లేందుకు రోడ్డు మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారట.

# ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలి

- మొదటి పేజీ తరువాయి

కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**భూములు కేటాయించిన సంస్థలకు వేగంగా అనుమతులు**

రాజధాని అమరావతిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏమేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సంస్థలకు స్థలం ఇచ్చేస్తేనే పని పూర్తికాదని వీటికి అనుసంధానంగా పెట్టుబడులు, వెంచర్లు కూడా రావాలన్నారు. ఒక్కో ఇటుకా పేరిస్తేనే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని సీఎం అన్నారు. రాజధాని నగరంలో పెట్టుబడులతో పాటు నగరాభివృద్ధి కూడా జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. పెద్ద ప్రాజెక్టులను సీబీఎన్ మాత్రమే సమర్థంగా చేయగలుగుతారని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ కూడా చెప్పారని... ఈ క్రెడిబిలిటికి నష్టం కలగకుండా చూడాలన్నారు. అమరావతిలో స్పోర్ట్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆసుపత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.

# గుజరాత్ లోని రిలయన్స్ రిఫైనరీని టార్గెట్ చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

బెదిరించారు. ఈ రిఫైనరీ ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్-సైట్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా గుర్తింపు పొందింది. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఒక విందు సమావేశంలో, మునీర్ ఆర్ఐఎల్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ చిత్రంతో పాటు ఖురాన్ శ్లోకాన్ని ప్రస్తావిస్తూ ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ప్రస్తావించారు. అంతేకాదు, భారత్ కు అణు హెచ్చరికలు కూడా చేశారు. అమెరికా నేలపై నుంచి మునీర్ చేసిన ఈ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ యొక్క యుద్ధోన్మాద వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయని భారత్ అభిప్రాయపడింది. కాగా, మునీర్ న్యూక్లియర్ వార్నింగ్ నేపథ్యంలో... భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక, అణు సామర్థ్యంపై చర్చ మొదలైంది.

**సైనిక బలం: భారత్ ఆధిపత్యం**

ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ ప్రకారం, భారత్ సైనిక బలం పాకిస్థాన్ కంటే చాలా ఎక్కువ. భారత్‌లో సుమారు 14 లక్షల మంది సక్రియ సైనిక సిబ్బంది ఉన్నారు, వీరిలో 12.3 లక్షలు ఆర్మీ, 75,500 నౌకాదళం, 1,49,900 వైమానిక దళం, మరియు 13,350 కోస్ట్ గార్డ్‌లో ఉన్నారు. దీనికి విరుద్ధంగా, పాకిస్థాన్‌లో 7 లక్షల కంటే తక్కువ సైనిక సిబ్బంది ఉన్నారు. 5,60,000 మంది ఆర్మీ, 70,000 మంది వైమానిక దళం, మరియు 30,000 మంది నౌకాదళంలో ఉన్నారు. అంతేకాక, భారత్‌లో 25 లక్షల మంది పారామిలటరీ బలగాలు ఉండగా, పాకిస్థాన్‌లో కేవలం 5 లక్షల మంది మాత్రమే ఉన్నారు.

**న్యూక్లియర్ సామర్థ్యం: భారత్ ముందంజ**

రెండు దేశాలు న్యూక్లియర్ ఆయుధాలను కలిగి ఉన్నప్పటికీ, గత 20 ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే... భారత్‌లో 180 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా, పాకిస్థాన్‌లో 170 ఉన్నాయని అంచనా. భారత్ అగ్ని-5 క్షిపణులు బహుళ లక్ష్యాలను ఒకేసారి ఛేదించగల మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీఎంట్రీ వెహికల్స్ (ఎంఐఆర్‌వీ) సాంకేతికతను కలిగి ఉన్నాయి. అగ్ని-5 రేంజ్ 5,000 నుంచి 8,000 కి.మీ. వరకు ఉండగా, పాకిస్థాన్ యొక్క షాహీన్-3 క్షిపణి రేంజ్ 2,750 కి.మీ. మాత్రమే.

# 'కాల్చి పారేస్తా' అన్న పులివెందుల డీఎస్పీపై అంబటి రాంబాబు ఫైర్

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు ముగిశాయి. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లను మాత్రమే ఓటు వేసేందుకు లోపలకు అనుమతించారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులను భారీ భద్రత మధ్య కడపకు తరలించనున్నారు. మరోవైపు, పోలింగ్ జరగుతున్న సమయంలో పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి ఆ పార్టీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి వచ్చారు. ఈ క్రమంలో అవినాశ్ ను పోలీసులు వైసీపీ కార్యాలయంలోనే నిర్బంధించారు. దీంతో, అక్కడకు పెద్ద సంఖ్యలో చేరుకున్న వైసీపీ కార్యకర్తలు హంగామా సృష్టించారు. ఈక్రమంలో అక్కడి నుంచి వెళ్లిపోవాలని కార్యకర్తలను డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశించారు. దీంతో, వైసీపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో, అక్కడే ఉన్న పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ వైసీపీ కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాల్చిపడేస్తా నా కొ..కా.. నువ్వు తాగి మాట్లాడొద్దు... ఏమనుకుంటున్నావ్.. యూనిఫాం ఇక్కడ" అంటూ గట్టిగా హెచ్చరించారు.

డీఎస్పీ వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. పోలీసు ఉద్యోగం ఇచ్చింది ప్రజలను కాల్చిపారేయడానికా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డీఐజీ ప్రవీణ్ అండగా ఉన్నారని అహంకారమా? అని మండిపడ్డారు. కార్యాలయంలో ఓవైపు ఎంపీ ఉండగానే... బయట కార్యకర్తలను కాల్చిపారేస్తాను అనడం డీఎస్పీ అహంకారానికి నిదర్శనమని అన్నారు. టీడీపీని గెలిపించడానికే ఖాకీ దుస్తులు వేసుకున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాకీ బదులు పచ్చ చొక్కాలు వేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. కేవలం రెండు జడ్పీటీసీల కోసం చంద్రబాబు ఇంత దారుణాలకు ఒడిగట్టాలా? అని అంబటి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు వందేళ్ల వెనుకకు తీసుకెళ్లారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రారంభించిన ఈ సంప్రదాయం ఆయనను, ఆయన కుమారుడిని వెంటాడదా? అని వ్యాఖ్యానించారు. ఈరోజు జరిగిన పరిణామాలతో వైసీపీ కార్యకర్తల గుండెలు మండిపోతున్నాయని చెప్పారు.

# తీవ్ర ఉద్రిక్తతల నడుమ... ముగిసిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ పోలింగ్

- మొదటి పేజీ తరువాయి

అవకాశాన్ని కల్పించారు. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాలు, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే పులివెందులలో 71.36 శాతం, ఒంటిమిట్టలో 66.39 శాతం ఓటింగ్ నమోదైంది.

ఈ ఉప ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల్లోనూ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య గట్టి పోటీ కనిపించింది. పులివెందులలో టీడీపీ తరఫున బీటెక్ రవి అర్ధాంగి మారెడ్డి లతారెడ్డి, వైసీపీ తరఫున హేమంత్‌రెడ్డి ప్రధాన అభ్యర్థులుగా బరిలో నిలిచారు. ఒంటిమిట్టలో టీడీపీ నుంచి ముద్దు కృష్ణారెడ్డి, వైసీపీ నుంచి ఇరగం రెడ్డి పోటీ పడ్డారు. రెండు చోట్లా మొత్తం 11 మంది చొప్పున అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు.

కాగా, ఒంటిమిట్టలో పోలింగ్ సందర్భంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోకి వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మేనమామ కె. రవీంద్రనాథ్ రెడ్డి తన అనుచరులతో కలిసి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వారు పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న బారికేడ్లు, కుర్చీలను తోసివేయడంతో అక్కడ గందరగోళం చెలరేగింది. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వైసీపీ నేతలను చెదరగొట్టి, పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.

# ఏపీలో 31 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం..

- మొదటి పేజీ తరువాయి

జాబితాను ప్రభుత్వం మంగళవారం అధికారికంగా విడుదల చేసింది. సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేస్తూ ఈ నియామకాలు చేపట్టడం గమనార్హం. ఈ పదవుల కేటాయింపులో ప్రభుత్వం బీసీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించింది. మొత్తం 31 పోస్టులలో 17 పదవులను బీసీలకే కేటాయించి సామాజిక న్యాయం పట్ల తమ నిబద్ధతను చాటుకుంది. వీరితో పాటు ఓసీ వర్గానికి 6, ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, మైనార్టీలకు 2 చొప్పున పదవులను కేటాయించారు. ఈ నియామకాల ద్వారా అన్ని వర్గాలకు సమ ప్రాతినిధ్యం కల్పించే ప్రయత్నం చేసినట్లు స్పష్టమవుతోంది. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ నేతలకు కూడా ఈ జాబితాలో సముచిత స్థానం కల్పించారు.

# లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను తీవ్రవాద సంస్థగా ప్రకటించండి

కెనడాలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ కన్జర్వేటివ్ పార్టీ తాజాగా మార్క్ కార్నీ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ గ్యాంగ్ సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

కెనడాలో బిష్ణోయ్ గ్యాంగ్ ఆగడాలు పెరుగుతున్నాయంటూ స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కపిల్ శర్మ కేఫ్‌పై రెండుసార్లు కాల్పులు జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ కాల్పుల్లో బిష్ణోయ్ గ్యాంగ్ పాత్ర ఉందనే వాదనలు వినిపించాయి. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తోందని, కెనడా పౌరులను దోచుకుంటోందని, హత్య కేసుల్లో వారి ప్రమేయం ఉందని కెనడా ఎంపీ ఫ్రాంకా కాపుటో ఆ లేఖలో పేర్కొన్నారు. స్థానికంగా, విదేశాల్లో పలు హింసాత్మక ఘటనలకు తామే బాధ్యులమని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుందని గుర్తు చేశారు. రాజకీయ, మతపరమైన, సైద్ధాంతిక కారణాలతో ఈ గ్యాంగ్ అనేక సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందని, ఈ అంశాలన్నీ వారిని ఉగ్రవాద సంస్థ జాబితాలో చేర్చడానికి తగిన కారణాలని లేఖలో పేర్కొన్నారు. తద్వారా వీరి కార్యకలాపాలను అణిచివేసేందుకు భద్రతా సంస్థలకు అవకాశం ఉంటుందని తెలిపారు. బిష్ణోయ్ గ్యాంగ్ కార్యకలాపాలపై పలువురు కెనడా రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. బ్రాంప్టన్ మేయర్ పాట్రిక్ బ్రౌన్ సహా నలుగురు కెనడియన్ నేతలు గతంలో ఇలాంటి విజ్ఞప్తులు చేశారని తెలిపారు. బ్రిటిష్ కొలంబియా ప్రీమియర్ డేవిడ్ ఈబే, అల్బెర్టా ప్రీమియర్ డేనియల్ స్మిత్, సర్రే మేయర్ బ్రెండా లాకీలు కూడా బిష్ణోయ్ గ్యాంగ్‌పై చర్యలు తీసుకోవాలని కోరిన వారిలో ఉన్నారని వెల్లడించారు. ఈ గ్యాంగ్‌పై చర్యలు తీసుకోవడానికి రాజకీయంగా ఏకాభిప్రాయం ఉందని స్పష్టం చేశారు.

# ధోనీ రూ.100 కోట్ల పరువు నష్టం కేసులో కదలిక... విచారణకు హైకోర్టు ఆదేశం!

- మొదటి పేజీ తరువాయి

విచారణలో భాగంగా ధోనీ వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు ప్రత్యేకంగా ఒక అడ్వకేట్ కమిషనర్‌ను నియమిస్తున్నట్లు కోర్టు ప్రకటించింది.

**విచారణకు అడ్వకేట్ కమిషనర్**

జస్టిస్ సీవీ కార్తికేయన్ ఈ కేసుపై విచారణ జరిపారు. కేసు విచారణను వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు, ధోనీ వాంగ్మూలంతో పాటు ఇతర సాక్ష్యాధారాలను నమోదు చేయడానికి అడ్వకేట్ కమిషనర్‌ను నియమించారు. దీనివల్ల అనవసర జాప్యం నివారించవచ్చని న్యాయస్థానం అభిప్రాయపడింది. క్రాస్ ఎగ్జామినేషన్ కోసం ఈ ఏడాది అక్టోబర్ 20, డిసెంబర్ 10 తేదీల్లో తాను అందుబాటులో ఉంటానని ధోనీ తరఫున కోర్టుకు తెలిపారు. విచారణకు పూర్తిగా సహకరిస్తానని, కోర్టు, కమిషనర్ సూచనలను పాటిస్తానని ఆయన తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

**కేసు పూర్వాపరాలు**

2013లో ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్, బెట్టింగ్ కుంభకోణం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ వివాదంపై కొన్ని మీడియా సంస్థలు, జర్నలిస్టులు టీవీ చర్చల్లో తనపై నిరాధారమైన వ్యాఖ్యలు చేశారని, తన ప్రతిష్టకు తీవ్ర నష్టం కలిగించారని ఆరోపిస్తూ ధోనీ 2014లో ఈ పరువు నష్టం దావా వేశారు. తన పరువుకు నష్టపరిహారంగా రూ.100 కోట్లు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కుంభకోణం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లపై రెండేళ్ల నిషేధం పడింది. సీఎస్‌కే అధికారి గురునాథ్ మీయప్పన్, రాజస్థాన్ రాయల్స్ యజమాని రాజ్ కుంద్రా వంటి ప్రముఖులపై ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ వివాదంలో ధోనీపై వ్యక్తిగతంగా ఎలాంటి ఆరోపణలు లేనప్పటికీ, మీడియా కథనాలు హద్దులు దాటాయని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తాజాగా హైకోర్టు ఆదేశాలతో, పదేళ్లుగా నలుగుతున్న ఈ కేసు విచారణ త్వరగా పూర్తయ్యే అవకాశం కనిపిస్తోంది.

# సైబర్ నేరాల్లో తెలంగాణ టాప్... దేశ సగటు కంటే 10 రెట్లు ఎక్కువ!

- మొదటి పేజీ తరువాయి

చేసిన 2022 మధ్యంతర డేటా వెల్లడించింది.

ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ రేటు సగటున 4.8 శాతంగా ఉండగా, తెలంగాణలో ఇది 40.3 శాతంగా నమోదైంది. దీంతో ఈ జాబితాలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే సైబర్ నేరగాళ్లు ఎక్కువగా క్రియాశీలంగా ఉన్నట్లు ఈ నివేదిక సూచిస్తోంది. తెలంగాణ తర్వాత కర్ణాటక రెండో స్థానంలో ఉంది. ఇతర రాష్ట్రాల విషయానికొస్తే, మహారాష్ట్రలో సైబర్ క్రైమ్ రేటు 6.6 శాతంగా నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 4.4, అసోంలో 4.9, ఉత్తరప్రదేశ్, ఒడిశాలలో 4.3 శాతం చొప్పున ఉంది. పెద్ద రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ కేవలం 0.4 శాతం క్రైమ్ రేటుతో మెరుగైన స్థానంలో నిలవడం గమనార్హం. కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఢిల్లీ 3.2 శాతం, పుదుచ్చేరి 3.9 శాతం క్రైమ్ రేటుతో సైబర్ నేరాలకు హాట్‌స్పాట్‌లుగా మారాయి. ఢిల్లీ పోలీసుల డేటా ప్రకారం, 2024లో సైబర్ మోసాల ద్వారా ఢిల్లీ వాసులు రూ. 817 కోట్లు నష్టపోయారు. 2025లో జూన్ 30 నాటికి మొదటి ఆరు నెలల్లోనే రూ. 70.64 కోట్లు కోల్పోయారు.

దేశంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఇటీవల లోక్‌సభకు తెలిపారు. ఇందులో భాగంగా 'ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్' (I4C) ఏర్పాటు చేశామని, ఆన్‌లైన్‌లో ఫిర్యాదుల కోసం 'నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్' (cybercrime.gov.in) ప్రారంభించామని వివరించారు. దీంతో పాటు, మహిళలు, చిన్నారులపై జరిగే సైబర్ నేరాలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు పోలీస్ విభాగాల్లో ప్రత్యేక యూనిట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# పులివెందులలో 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచింది

- మొదటి పేజీ తరువాయి

భయాలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వ్యాఖ్యానించారు. గత 30 సంవత్సరాలుగా పులివెందులలో భయానక వాతావరణం ఉండేదని, కానీ ఈ ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయడం గొప్ప మార్పుకు సంకేతమని లోకేశ్ పేర్కొన్నారు. స్వేచ్ఛగా ఓటు వేసిన పులివెందుల ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

వైసీపీ వైఖరిని ఎండగడుతూ, "వైసీపీ మూర?త్వానికి మరణం లేదని మరోసారి రుజువైంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలను సక్రమంగా నిర్వహించడమే తప్ప, ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకోవడం కాదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిందని, ప్రస్తుతం ప్రజలు నిర్భయంగా తమ అభిప్రాయాన్ని వెల్లడించగలుగుతున్నారని లోకేశ్ పేర్కొన్నారు.

# వై ఎస్ జగన్ మోహన్ రెడ్డితో మర్యాద పూర్వక భేటీ డిప్యూటీ మేయర్ కటుమూరి

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఆగస్టు 12 :**మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మంగళవారం తాడేపల్లి లోని పార్టీ కార్యాల యం లో విశాఖపట్నం జిల్లా వై ఎస్ ఆర్ సీపీ అధ్యక్షులు కె కె రాజు తో,డిప్యూటీ మేయర్ కటమూరి సతీష్ మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ మేరకు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపా రు.ఇటీవల జరిగిన స్టాడింగ్ కమిటీ ఎన్నిక పట్ల వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్నం వై ఎస్ ఆర్ సీపీ అధ్యక్షులు కే కే రాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, పార్టీ నేతలను, కార్యకర్తలు ను అభినందించారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# రూ.కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జా!







- యుఎల్సి ల్యాండ్‌ను కబ్జా చేసిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు!
- జిరాయితీ సర్వే నెంబర్లతో యుఎల్సి ల్యాండ్‌లో ఆక్రమణలు!
- విఆర్వో సుబ్రమణ్యమే ప్రధాన సూత్రదారుడు!
- కబ్జా జరుగుతుందని విఆర్వోకి ఫోన్‌చేస్తే..నిముషాల్లో కబ్జాకోర్లకు చేరవేత!
- కబ్జాను అడ్డుకుంటున్న స్థానికులు, జర్నలిస్టులపై బెదిరింపులు!
- కబ్జాదారుల గుప్పెట్లో 9 ఎకరాల 98 సెంట్లు ప్రభుత్వభూములు!
- ఇప్పటికే ప్రభుత్వభూములను జిరాయితీ సర్వేనెంబర్లతో మాయం!
- చోద్యం చూస్తున్న ఎమ్మార్వో, ఆర్డివో, జాయింట్ కలెక్టర్‌లు!

**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 12 :** రెవెన్యూశాఖ పరువు రోజురోజుకిఅధ:పాతాళానికి దిగజారిపోతోంది. ఈ శాఖలో ఆర్డీవోలు, తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లే కాదు..చివరకు విఆర్వోలు సైతం వందల కోట్లకు పడగలెత్తడం, బినామీల పేర్లతో అవినీతి నిరోధకశాఖ చిక్కడంవంటి సందర్భాలు విస్మయానికి గురిచేస్తోంది. రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ భూములు కల్పతరువుగా మారుతున్నాయి. ఓపక్క రికార్డుల ట్యాంపరింగ్, మరోవైపు భూకబ్జాల్లో అక్రమార్కులకు సహకరిస్తూ.. ప్రభుత్వ భూములనే జిరాయితీగా మార్చడంలో సర్వేయర్ల నుంచి రెవెన్యూ ఉన్నతాధికారుల స్థాయి వరకు కోట్లు కూడబెట్టిన్న సంఘటనలు కోకొల్లలున్నాయి. దీనికి తామేమి తీసిపోలేదన్నట్టుగా గోపాలపట్నం వీఆర్వో సుబ్రమణ్యం అందినకాడికి చక్కబెట్టుకుంటున్నాడనే ఆరోపణలు ఎక్కువగా రెవెన్యూలో వినిపిస్తున్నాయి. గోపాలపట్నం మండల తాశీల్దార్ కార్యాలయంలో చక్రం తిప్పేది విఆర్వోలే. తహసీల్దార్లు, డిటీలు సైతం వీఆర్వోలను కాదని ఏ పనిచేయని పరిస్థితి నెలకొంది. ఏళ్ల తరబడి పాతుకుపోయిన వీఆర్వో సుబ్రమణ్యం ఎన్నిసార్లు బదిలీ చేసినా రాజయకీయ ఒత్తిళ్లతో లక్షలు కుమ్మరించి, తాము కోరుకున్న చోట పోస్టింగ్‌ను క్షణాల్లో పొందుతున్నాడు. గతంలో పలుమార్లు బదిలీ చేసినా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డివోలపై ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు బలంగా కన్పించింది. అందుకే ఇక్కడనుంచి ట్రాన్సఫరైనా డిఫ్‌టేషన్‌పై మరల గోపాలపట్నం రెవెన్యూకి వచ్చి, విఆర్వోగా చెలామణి అవుతున్నాడంటే..ఆయన రేంజ్ ఏంటో ఇప్పటికే అర్థమౌతుంది. వివరాల్లోకి వెళ్తే..

జివిఎంసి 89వ వార్డు, గోపాలపట్నం, కొత్తపాలెం, భగత్‌సింగ్‌నగర్‌లో ఎలక్ట్రానిక్ ఛానల్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ఆయనతో గోపాలపట్నం విఆర్వో సుబ్రమణ్యం కుమ్మక్కై మీడియాను అడ్డుపెట్టుకున్ని ప్రభుత్వ భూములకు జిరాయితీ సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్లు చేసి, ప్రహారిలు, కంచెలు వేసి, భూకబ్జాలకు పాల్పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గోపాలపట్నం మండల తాశీల్దార్ కార్యాలయం పరిధి కొన్ని రూ.కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములున్నాయి. వీటిని ఇప్పటికే నకిలీ సర్వేనెంబర్లతో భూకబ్జాదారులకు విఆర్వో సుబ్రమణ్యం ధారదత్తం చేసేశారని ఆరోపణలున్నాయి. అందులో భాగమే..సర్వే.నెం.124లో మూడు ఎకరాల 7 సెంట్లు జిరాయితి భూముందని, దీనికి అనుకొనే సర్వే.నెం.124/3డి2, ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టేంఫ్ డిపార్టుమెంట్‌లో సీరియల్ నెం.321లో 2592 చదరపు గజాల స్థలముంది. దీనిపై స్థానిక జర్నలిస్టు కన్నుపడిరది. అంతే విఆర్వో సహాకారంతో ప్రక్కా ప్రణాళికతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, పునాదులు వేశారని, పక్కా యుఎల్‌సి ల్యాండ్‌ను కబ్జా చేశారని స్థానికులు, జర్నలిస్టులు ఫిర్యాదు చేసిన, ఫోన్‌చేసినా సరైన సమాధానం ఇవ్వకుండా ఫిర్యాదారులపై విఆర్వో రంకిలేస్తూ..ఫిర్యాదుదారుడు ఫోన్ నెంబర్ నిముషాల్లోనే కబ్జాదారుడుకి చెరవేయడంతో యల్లపువానిపాలెం టిడిపి కార్యకర్తతో జర్నలిస్టు పెద్ద గొడవకి దిగాడు. ఈ వ్యవహారం కొట్లాట వరకు వెళ్లడంతో స్థానిక ప్రజాప్రతినిధి పంచాయితీ చేసినట్లు విశ్వనీయ సమాచారం. అంతేకాకుండా విఆర్వో సుబ్రమణ్యం ఫోన్‌కాల్ రికార్డు, జర్నలిస్టు కాల్ రికార్డులను పరిశీలిస్తే, వీళ్ల ఇద్దరి బండారం బయటపడుతుంది. కబ్జా స్థలంలో ఎవడ్కైనా..వస్తే.. ఖబ్డదార్ అంటూ సవాల్ విసరడంతో స్థానికులు, జర్నలిస్టులు గురుగా వున్నారు. దీంతో సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ, జివిఎంసీ అధికారులు ల్యాండ్ చుట్టూప్రక్కలకు వెళ్లడానికి భయంతో బెదిరిపోతున్నారని, అందుకే రెండు మాసాలగా ఆక్రమణ జరుగుతున్నా..ఎవరు స్థలంపై కన్నెత్తి చూడడానికి సాహసించలేకపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదలు చిన్న చిన్న ఇల్లు కట్టుకుంటే గెద్దల్లా వాలిపోయే విఆర్వో ఇప్పుడు ఎక్కడకి పోయ్యాడని ప్రశ్నిస్తున్నారు.

అంతేకాకుండా సర్వేనెం.124లో చుట్టూ 113, 114, 122, 123, 125, 126, 137 సర్వే నెంబర్లో ప్రభుత్వ భూములున్నాయి. ఈ సర్వేనెంబర్లలో 113/14, 18సెంట్లు, 113/2ఏలో 6సెంట్లు, 114లో రెండు ఎకరాల 7 సెంట్లు, 114/1లో 9 సెంట్లు, 122/1లో 4 ఎకరాల 70 సెంట్లు, 123/1లో 14 సెంట్లు, 125/1 50 సెంట్లు, 125/2 13 సెంట్లు, 126/8లో 30 సెంట్లు, 126/10లో 28 సెంట్లు, 126/16లో 28 సెంట్లు, 137లో ఎకరాల 75 సెంట్లు, మొత్తం 9 ఎకరాల 98 సెంట్లు ప్రభుత్వ భూమి, అందులో 86 సెంట్లు గ్రామకంతం ముంది. దీనినే జిరాయితీ సర్వే నెంబర్లతో గోపాలపట్నం సబ్‌రిజిష్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసారని, ఆ డాక్యుమెంట్లతోనే కబ్జాకు ఎగబడ్డారని, దీనికి విఆర్వో సుబ్రమణ్యం అండ ఉండడం వల్లనే దర్జాగా భూకబ్జాకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రూ.కోటి పైబడి విలువచేసి యుఎల్‌సి స్థలం కబ్జాదారి గుప్పెట్లో వెళ్లడానికి కర్త, కర్మ, క్రియ విఆర్వో సుబ్రమణ్యమే ప్రధాన సూత్రధారుడు. స్థానిక తాశీల్దార్ కార్యాలయంలో ఐదు సంవత్సరాలగా గోపాలపట్నం, వెంకటాపురం, ఏరియాలో సుదీర్ఘ కాలం విఆర్వోగా పనిచేసాడు. ఈయన హయాంలోనే ప్రభుత్వ భూములు ఎక్కువగా కబ్జాలకు గురయ్యాయని, గోపాలపట్నం సబ్‌రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్లను పరిశీలిస్తే.. ఎన్ని భూములు కబ్జాల బారిని పడ్డాయో ఇటే అర్థమౌతుంది. తోటి విఆర్వోలను బూచిగా చూపుతూ..నేను నిజాయితీ పరుడనని ఢంకా మోగించుకోవడం తప్పా..చేసేవని భూకబ్జాల భాగోతమే. చిన, చిన దొంగతనాలు చేసేవాడు దొంగైతే..కొన్ని కోట్లు విలువచేసిన ప్రభుత్వ భూములను నకిలీ సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్లు చేసి, భారీ అపార్టుమెంట్లు, రెసిడెన్సియల్ బిల్డింగ్‌లు, కంచెలు, పునాదులు వేసిన కబ్జాదారులు ఏమౌతారు? ఇలాంటివారిపై గర్నమెంట్ శాఖపరమైన చర్యలకు ఎందుకు ఉపక్రమించలేదు. సర్కార్ ఆస్తులను కబ్జా చేస్తుంటే, విఆర్వో ఏమి చేస్తున్నాడో..ఇలాంటివారిపై ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డివోలు చొరవ తీసుకొని, సిబిసిఐడి, విజిలెన్స్, లోకాయుక్త, అవినీతి నిరోధకశాఖలతో పారదర్శకం దర్యాప్తు చేయించి, ప్రభుత్వ భూములకు జిరాయితీ సర్వే నెంబర్లతో డాక్యుమెంట్లు సృష్టించి, కబ్జాలకు పాల్పడుతున్న నేరగాళ్లను ఉపేక్షించకుండా ల్యాండ్ గ్రాబింగ్ కేసులు పెట్టాలని, కబ్జాకు గురైన కోట్లు ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**గమనిక :**
ప్రస్తుతం కబ్జా గురైన యుఎల్సి ల్యాండ్ జిరాయితి అయితే ఏ సర్వే హద్దులు పెట్టి జిరాయితిగా నిర్ధారణించారో.. ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ డిపార్ట్మెంట్లో సీరియల్ నెం.321లో సర్వే నెం.124/3డి2 నమోదు కాబడిన 2592 చదరపు గజాల స్థలము అక్కడ ఎక్కడుందో.. గుర్తించి, ఆ స్థలములో సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసి, ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టండి..అంతేకాకుండా సర్వే నెం. 124 చుట్టూ 7 సర్వే నెంబర్లతో తొమ్మిది ఎకరాల 98 సెంట్లు ప్రభుత్వ భూమి, గ్రామకంతం ఉంది. దానిని ఎవరు కబ్జా చేశారు..కబ్జా చేసిన కబ్జాదారుడిపై మీరు ఏ చర్యలు తీసుకున్నారో.. ప్రభుత్వానికి తప్పనిసరిగా లెక్కలు చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు!






# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 12 : తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డిని ఇటీవల రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన సందర్భంగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాలువ కప్పి పుష్పగుచ్చం ఇచ్చారు.

# తహసీల్దార్ బెదిరింపులు నందకోట గ్రామ రైతుల ఆందోళన



**అనంతగిరి,పెన్ పవర్,ఆగస్టు 12:** అనంతగిరి మండలంలోని నందకోట గ్రామంకు చెందిన రైతులు తమకు ప్రభుత్వం కేటాయించిన భూములపై తహసీల్దార్ బెదిరింపులకు గురవుతున్నారు.రైతుల వివరాల ప్రకారం, భీంపోలు పంచాయతీ పరిధిలోని నందకోట గ్రామంలో పూర్వ కాలం నుండి ప్రభుత్వ భూములు తమకు కేటాయించబడినట్లు తెలిపారు. ఆయా భూముల్లో పలు రకాల పంటలు, పళ్ళు, కూరగాయలు, తోటల సాగు చేస్తున్నామని, ప్రభుత్వం నుండి పట్టాలు కూడా అప్పటికే అందినట్లు స్పష్టం చేశారు.అయితే, ఇటీవల మండల తహసీల్దార్ ప్రభుత్వం ఇచ్చిన ఆ భూములను పర్యాటక అభివృద్ధి పేరుతో రద్దు చేస్తామని బెదిరిస్తున్నారని, రైతులు ఆరోపిస్తున్నారు. “మీకు ఉన్న పట్టాలు చెల్లవు, రద్దు అవుతాయి” అంటూ అధికారులు చెప్పడం రైతుల్లో ఆందోళనకు దారితీసిందని వారు తెలిపారు.ఈ విషయమై కలిసిన రైతులు గొండ రాము,వనపూరి ఈశ్వరమ్మ,వనపూరి కన్నయ్య,మోతుబోయిన సింహాచలం,ఊరికి సన్యాసి దేవుడు,గుండా రాము,ఊరికి మల్లేష్,ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణం స్పందించి, పేద రైతుల హక్కులను పరిరక్షించాలని, న్యాయంగా పొందిన భూములపై భయపెట్టే విధంగా అధికారుల చర్యలను నిలిపివేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# నులిపురుగుల నివారణ కు ఆల్బెండ్ జోల్ మాత్రలు తప్పని సరి...



● వైద్యాధికారిణి డా: బి. ప్రజ్ఞ...

**కురుపాం, పెన్ పవర్, ఆగస్టు-12:**జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం లంకాజోడు ప్రభుత్వగిరిజన సంక్షేమ సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాల లో విద్యార్థులకు మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యదికారి డాక్టర్ ప్రజ్ఞ నులిపురుగులు నివారణకు ఆల్బెండెజోల్ మాత్రలు వేయించారు.

డాక్టర్ ప్రజ్ఞ మాట్లాడు తూ

పిల్లల్లో నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషక లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయి అన్నారు. అందుకే వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను తప్పక తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో లంకాజోడు ప్రభుత్వగిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాల %ఎవీ% అరుణశ్రీ, వార్డెన్ తోయక రేవతి,

హెల్త్ అసిస్టెంట్ జె. తిరుపతి,యం.కన్నారావు. ఏ ఎన్ యమ్ నిర్మల మరియు స్కూల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాలొగొన్నారు

# ఆల్బెండజోల్ మాత్రలను తప్పక తీసుకోవాలి..

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఆగస్టు 12 :** చేతులను సబ్బుతో శుభ్రపరచు కొని ఆహారాన్ని తీసుకోవడం వలన నులిపురుగుల నుంచి రక్షణ పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆహార పదార్థాలు తీసుకునే ముందు, తరువాత శుభ్రపరచుకోవడం అలవాటుగా మారాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం స్థానిక డీవీఎం పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ వల్ల రక్తహీనత, పోషక లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు ప్రబలుతాయన్నారు. అందుకే వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను తప్పక తీసుకోవాలని అన్నారు. డీ-వార్మింగ్ డే సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలను కలెక్టర్ విద్యార్థులతో నమిలి మింగించారు. ఒక సం.రం నుండి 19 ఏళ్ల వరకు పిల్లలు, విద్యార్థులు వీటిని తప్పక తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని, ఈ రోజు వేయబడని వారికి ఈనెల 20న మాప్అప్ కార్యక్రమంలో మాత్రలు వేయాలని ఆదేశించారు. రక్తహీనతగా గుర్తించిన కిశోర బాలికలకు ప్రతీ రోజూ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, ఆర్.బి.ఎస్.కె పిఓ డా. టి.జగన్మోహన రావు, డిఈఓ బి.రాజ్ కుమార్, స్టేట్ కన్సల్టెంట్ డా కె.కిరణ్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డా.రఘు,డా. వినోద్, డా.కౌశిక్, వైద్యాధికారి డా.లావణ్య, హెచ్ఎం శ్రీధర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల మందులు పంపిణీ.





**డుంబ్రిగుడ:- పెన్ పవర్, ఆగష్టు,11:**జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని డుంబ్రిగుడ, కిల్లోగుడ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామల్లో వైద్య అధికారులు పి రాంబాబు, నజీబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు నులిపురుగుల మాత్రాలను మంగళవారం పంపిణి చేశారు. గసభ పంచాయితీ మొర్రిగుడ గ్రామంలో స్థానిక సిపిఎం సర్పంచ్ పి సునీత చిన్నారులకు నులిపురుగుల మాత్రాలను వేయించారు. అరమ, గేదలబంద పంచాయతీల్లో వైద్య అధికారి పి రాంబాబు నులి పురుగుల మందులను వేయించారు. మండల వ్యాప్తంగా అన్ని సబ్ సెంటర్ గ్రామల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిల్లోగుడ పి హెచ్ సి పీహెచ్ఎన్ జానకి, ఎం పి హెచ్ ఈ ఓ సంజీవ్, హెల్త్ అసిస్టెంట్ లు ఎస్ ప్రభాకర్, మండి సంజీవ్, ఎం ఎల్ హెచ్ పి హెచ్ పి లత, ఏఎన్ఎం రత్న కుమారి ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిల భారత విద్యార్థి సమాఖ్య (%ూూXూఖీ%) 90 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జెండా ఆవిష్కరణ చేసిన**

**మాజీ అధ్యక్షులు అమర్ జ్యోతి**

**పాడేరు, పెన్ పవర్, ఆగస్టు 12:**ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విద్యార్థుల హక్కులను కాలరస్తున్న జీవోలను రద్దు చేయాలి అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరులో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్, అధ్యక్షులు వి. కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ప్రారంభించారుఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జెండా ఆవిష్కరణ చేసిన రాష్ట్ర మాజీ నాయకులు అమర్ జ్యోతి

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాడేరులో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్, అధ్యక్షులు వి. కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ నాయకులు అమర్ జ్యోతి ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్నటువంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అని కొనియాడారు. ఆగస్టు 12 1936 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90వ వసంతం లోకి అడుగుపెట్టిందన్నారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం ఎవరి లబ్ది కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే కాలరాస్తుందన్నారు. దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చారని ఆ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకంలో చాలా శరతులు పెట్టి చాలామంది విద్యార్థులకు అందకుండా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీవో నెంబర్ 107,108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సమరశీల పోరాటాలు చేస్తుందని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు జగదీశ్, ఇసాక్, బాలు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో (బాలికలు )నిర్వహించిన నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

● ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్

● ఏ.ఎస్.దీనెస్ కుమార్ ఐ.ఏ.ఎస్

**పాడేరు, పెన్ పవర్,ఆగస్టు 12:**ఈ రోజు అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలం, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల (బాలికల) శ్రీకృష్ణాపురంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తో కలిసి విద్యార్థినీలకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పిల్లలలో నులిపురుగులు పోషకాలను శోషించడంలో ఆటంకం కలిగిస్తాయి. దాంతో రక్తహీనత, పోషకాహార లోపం, మానసిక మరియు శారీరక అభివృద్ధి దెబ్బతింటుందని చెప్పారు. నులిపురుగుల ఉధృతి తక్షణ ప్రతికూల ప్రభావాలను చూపకపోయినా, దీర్ఘకాలికంగా మానవ ఆరోగ్యానికి హానికరమని, నిరంతర ఇన్ఫెక్షన్ పిల్లల అభ్యాసం, అభివృద్ధి, మానసిక ఆరోగ్యం, పోషకాహారం పై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ సమస్యను నివారించడానికి ప్రభుత్వం 2-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగులను తొలగించేందుకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రారంభించిందని తెలిపారు.

నులిపురుగులు సోకిన పిల్లలు మరియు కిశోరులు రక్తహీనత, పోషక లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలకు గురయ్యే అవకాశం



ఉంటుందని తెలిపారు. 2%-%19 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రీ-స్కూల్ మరియు పాఠశాల వయస్సు గల పిల్లలందరికీ (నమోదు చేసిన వారు, చేయని వారు అందరికీ) పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల వేదికగా నులిపురుగులను తొలగించడం ద్వారా వారి మొత్తం ఆరోగ్యం, పోషక స్థితి, విద్యకు ప్రాప్యత మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడమే ఈ దినోత్సవ లక్ష్యం అని తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు పర్యావరణ మరియు వ్యక్తిగత పరిశుభ్రత విలువపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుచున్నదని తెలిపారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు గారు మాట్లాడుతూ, 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 3,214 అంగన్‌వాడీ కేంద్రాలు, 3,124 ప్రభుత్వ పాఠశాలలు, 82 ప్రైవేటు పాఠశాలలు, 46 జూనియర్ కళాశాలలు మరియు 16 ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ కళాశాలలు కలిపి 2%-%19 సంవత్సరాల వయస్సు గల మొత్తం 3,16,754 మంది అర్హులైన చిన్నారులు, విద్యార్థినీ విద్యార్థులు ఉండగా వీరిలో 3,02,816 మందికి ఈరోజు అల్బెండజోల్ మాత్రలను అందించడం జరిగిందని 95.6% శాతం పూర్తైందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 4,321 టీంలు ఏర్పాటు చేసి, 336 మంది పర్యవేక్షణ సిబ్బందిని నియమించామని అన్నారు. అనివార్య కారణాల వల్ల మాత్రలు తీసుకోని విద్యార్థినీ, విద్యార్థులకు మాప్-అప్ రౌండ్ ద్వారా 20.08.2025 న మాత్రలు పంపిణీ చేయడం జరుగునని తెలిపారు. అల్బెండజోల్ మాత్రల వలన ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని, అయితే ఏవైనా సమస్యలు తలెత్తితే సమీప వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా. ప్రతాప్, పి.హెచ్.సి. వైద్యాధికారి, ప్రోగ్రామ్ మేనేజర్ ఏగిరెడ్డి కిషోర్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవయవదానం రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న యువకుడు యింటి కృష్ణ మహేశ్వర్లు





**స్టాఫ్ రిపోర్టర్( మాదిరి చంటిబాబు) గూడెం కొత్తవీధి/చింతపల్లి, పెన్ పవర్,ఆగస్ట్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం పెంటపాడు గ్రామానికి చెందిన యింటి కృష్ణ మహేశ్వర్లు(చిన్న) రక్తదానం - అవయవ దానం చేయటంతో అనేక మందికి ఆదర్శంగా నిలిచారు.మంచి మనసు కలిగి తన మరణానంతరం కూడా తన అవయవాలు మరొకరి ద్వారా ఉపయోగపడాలి అనే సదుద్దేశంతో పెంటపాడు గ్రామానికి చెందిన ఇంటి కృష్ణ మహేశ్వరులు తన మరణానంతరం అవయవాలను దానం చేస్తున్నట్లు అంగీకార పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ దుమంతి సత్యనారాయణకు అందించారు.కృష్ణమహేశ్వర్లు ఆపదలో ఉన్నవారికి రక్తందానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. వ్యవసాయ కుటుం బానికి చెందిన ఈ యువకుడు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. రక్తదానం ఆవశ్యకత, ప్రాధాన్యత తెలి యడంతో ప్రతి మూడు నెలలకు ఒక సారి ఈయన స్వచ్ఛందంగానే రక్త దానం చేస్తున్నాడు.ఎక్కడ శిబిరాలు జరిగినా ఈయన హాజరవుతుంటాడు. ఎవరికైనా రక్తం అవసరమని సామా జిక మాధ్యమాల్లో తెలిస్తే చాలు అక్క డికే వెళ్లి రక్తం ఇస్తున్నాడు. తనది. ఏబీ పాజిటివ్ బ్లడ్ గ్రూపని, 18 సార్లు రక్తదానం చేసినట్లు కృష్ణమ హేశ్వర్లు తెలి పారు. ఎవరి వద్దా రూపాయి ఆశించకుండా సొంత ఖర్చుల తోనే దూరప్రాం తాల్లోని ఆసుపత్రులకు వెళ్లి రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అవయవదానంపై అవగాహన కల్పిస్తూ అవయవ దానం అనేది ఒక వ్యక్తి తన శరీరంలోని అవయవాలను మరొక వ్యక్తికి ఇవ్వడం, తద్వారా ఆ అవయవాలను అవసరమైన వారికి బదిలీ చేయడం ద్వారా వారి ప్రాణాలు కాపాడే ప్రక్రియ. ఇది అత్యంత మానవీయమైన, నిస్వార్థమైన సేవగా భావించబడుతుంది అన్నారు అవయవ దానంతో మరొకరి ప్రాణాన్ని రక్షించవచ్చు. ఉదాహరణకు, గుండె, కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాల దానం వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారికి జీవన ఆశ లభిస్తుంది.మనం మరణించిన తర్వాత



కూడా మన అవయవాలను దానం చేసి, మరొకరి జీవితం రక్షించవచ్చు. ఇది మన జీవితం తర్వాత కూడా మన సేవ కొనసాగుతుందనే భావనను కలిగిస్తుంది.అవయవ దానం గురించి అవగాహన కలగడం వల్ల సమాజంలో మానవతా విలువలు పెరుగుతాయి. ఇది ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుంది.కొంతమంది తమ శరీరాన్ని వైద్య శాస్త్ర పరిశోధనల కోసం దానం చేస్తారు. ఇది వైద్య విద్యార్థులు శరీర నిర్మాణాన్ని బాగా తెలుసుకోవడానికి మరియు కొత్త చికిత్సలు అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతుంది అన్నారు.అవయవ దానం అనేది ఒక జీవితం నుండి మరో జీవితం వరకు ఆశను ప్రసారం చేసే అత్యున్నత దానం. "మరణం అనంతరం మరొకరికి జీవనదానం" ఇవ్వాలనే సంకల్పం ప్రతి ఒక్కరిలో ఉండాలి. ఇది మన జీవితాన్ని మరింత అర్థవంతంగా మార్చుతుంది.

# 17, 18 తేదీల్లో భారీ వర్ష సూచన

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఆగస్టు 12 :** ఆగస్టు 17, 18 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ . శ్యామ్ ప్రసాద్ కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. వాతావరణ శాఖ సూచనల మేరకు కొన్ని ప్రాంతాల్లో 17, 18 తేదీల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. భారీ వర్షాలు కురిస్తే తదనుగుణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# రైతులఆర్థిక అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం:రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్






**పాడేరు, పెన్ పవర్, ఆగస్టు 12 :**అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో అన్నదాత సుఖీభవ తొలివిడత రైతుల ఖాతాలో జమ కావడంతో పాడేరు నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో తలారిసింగి నుండి పాతబస్టాండ్ వరకు రైతు సంబర భారీ ర్యాలీలో సాగింది ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం వర్ధిలాలి అంటూ నినాదాలు చేసారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తుచా తప్పకుండా అమలు చేస్తుందని రైతులకు రైతు బంధుగా అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందాని రైతుల ఖాతాలో నేరుగా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా డబ్బులను ప్రతి రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని రైతులకు భరోసా గా రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు విడతల వారీగా రైతు ఖాతాలో జమ చేస్తామని చెప్ప మాట తప్పకుండ అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నదాతలకు అండగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు అనంతరం పాడేరు నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గతంలో రైతులకు వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని సంవత్సరానికి 14వేల రూపాయలు రైతులకు ఇస్తామని చెప్పి దానిని పూర్తిగా అమలు చేయని పరిస్థితి గతంలో చూశామని ప్రజా సమస్యలను తక్షణమే పరిస్కారం చూపే గొప్ప ప్రభుత్వం టీడీపీ కూటమి ప్రభుత్వమని రైతులకు ఆర్థికంగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వం ధ్యాయమని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడ కృష్ణారావు,బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతి కుమారి,బీజేపీ సీనియర్ నాయకుడు కురుసా ఉమామహేశ్వరరావు,పీ ఏ సి ఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ, సూపర్ ఎంపీపీ రమణ మూర్తి,జి. మాడుగుల అప్పలరాజు,చింతపల్లి మండల అధ్యక్షులు పూర్ణచ్చందర్ రావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి,శోభకోట సర్పంచ్ పలాసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,టీడీపి నాయకులు రాధాకృష్ణ,డి,వి కుమారి,మర్ల మణి త్రినాధ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ఎంపీడీవో

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు12:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు డిప్యూటీ ఎంపీడీవో మహేష్ తో కలిసి పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి4సర్వేను సక్రమంగా నిర్వహించాలని, అలాగే తల్లికి వందనం ఈ కేవైసీ పూర్తి చేయాలని,ఐహెచ్ హెచ్ఎల్ఎస్ గ్రౌండింగ్,హర్ ఘర్ తిరంగా కార్యక్రమం, వర్క్ ఫర్ హోమ్ కౌశల్, ఐవిఆర్ఎస్ గ్రామాల మీద సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## కొట్నాపల్లి. నల్లరాయి క్వారిని శాశ్వతంగా మూసివేయాలి.

**నల్లరాయి క్వారీ మాకొద్దు అంటున్న గ్రామ ప్రజలు.**

**శాశ్వతంగా మూత అమలు జరగకపోతే. తీవ్రస్థాయి ఆందోళన చేస్తాం సిపిఎం.**



**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 12.** హుకుంపేట మండలం. ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్రకు కొట్నాపల్లి. నల్లరాయి క్వారీ బాధితులు పిర్యాదు చేసారు. అనంతరం అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోట్నాపల్లి క్వారీ హైవే రోడ్ నిర్మాణం కొరకు. ఇచ్చారని ఆయన అన్నారు. అయితే హైవే రోడ్ పనులు పూర్తి అయి ఏడాది గడిచిన క్వారీను ఎన్ హెచ్ 516 ఈ అధికారులు. అనధికారంగా నడిపారని ఆయన మండిపడ్డారు.

ఆదివాసీల భూములు,తోటలు, ఇల్లులు నష్టం కల్గిస్తున్న క్వారీ తక్షణమే అనుమతులు రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన. డిమాండ్ చేశారు హైవే రోడ్డు పనులు ముగిసిన ఇప్పటికీ చట్టవిరుద్ధంగా క్వారీ నడపడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తూ ఉందని. తక్షణమే క్వారీ మూసివేయాలని ఆయన.డిమాండ్ చేశారు

క్వారీ మూసివేయాలని. ఆదివాసీ ప్రజలు చాలకాలంగా ఆందోళన చేస్తున్న అధికారులు న్యాయం చెయ్యలేదు భూములు నష్టపోతున్న బాధితులకు పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి. బాధితులకు అన్యాయం చేశారు తక్షణమే క్వారీ మూసివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల కమిటి కార్యదర్శి టీ.కృష్ణారావు,సి పి ఎమ్ పార్టీ హుకుంపేట మండల పరిషత్ వైస్ చైర్మన్ ఎస్, కొండలరావు కొత్నపల్లీ పీసా కార్యదర్శి జి.ప్రసాద్ గ్రామస్తులు పీ.శ్రీను,కె.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్



**పాడేరు, పెన్ పవర్,ఆగస్టు 12:**సహజ మరణానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్.

చింతపల్లి మండలానికి చెందిన గోకాడ నాగరాజు గత సంవత్సరం మర్చి 24న సహజ మరణం పొందిన వారికి కుమారులైన గోకాడ చరణ్ తేజాకి మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో పియమ్ జెజెవై కేంద్ర ప్రభుత్వం భీమా రూ. 2 లక్షల చెక్కును అందజేశారు.

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జనని సురక్షా క్యాంపైన్ జూలై 1 నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జిల్లా వారీగా 430 గ్రామ పంచాయతీల్లో అవగాహనా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఎల్ డి యమ్ మూతునాయుడు అన్నారు. గోకాడ చరణ్ మాట్లాడుతూ తన తండ్రి మరణించిన వెంటనే యూనియన్ బ్యాంకు వారు సత్వరం స్పందించారని, జిల్లా కలెక్టర్, ఎల్డియమ్, యూనియన్ బ్యాంకు వారి సహకారంతో భీమా చెక్ అందిందన్నారు.చెక్కు పంపిణిలో చింతపల్లి యూనియన్ బ్యాంకు మేనేజర్ గౌతమ్ కుమార్ ఉన్నారు.

## ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన జీకే వీధి మండల జనసేన నాయకులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో గల చింతపల్లి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా, జనసేన పార్టీ పెందుర్తి శాసనసభ్యులు, ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు గారిని జీకే వీధి మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో జీకే వీధి మండల జనసేన అధ్యక్షులు కొయ్యం బాలరాజు, ప్రధాన కార్యదర్శి పోత్తూరు విష్ణుమూర్తి,నాయకులు గడుతూరి రమణ,చిక్కుడు అశోక్, మచ్చుల కళ్యాణ్ చక్రవర్తి, రఘువంశి ఈశ్వరరావు, అనిల్ కుమార్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో స్థానిక సమస్యలపై చర్చించి, పార్టీ బలాన్ని గ్రామీణ స్థాయిలో మరింత మజుబుతంగా పెంచే విధానాలపై మార్గదర్శనం పొందారు.



## ఏపీ ఎలక్ట్రిసిటీ కబడ్డీ జట్టుకు కెప్టెన్‌గా కే.శ్రీనివాసులు ఎంపిక

**సెప్టెంబర్ 1-4 వరకు తెలంగాణలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 12:** సెప్టెంబర్ 1 నుండి 4వ తేదీ వరకు తెలంగాణ ట్రాన్స్కో ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ స్థాయి ఎలక్ట్రిసిటీ కబడ్డీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొననున్న కబడ్డీ జట్టును ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రకటించింది.ఈ జట్టుకు సీలేరుకు చెందిన అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ (ఏడిఈ) కే. శ్రీనివాసును కెప్టెన్‌గా నియమించింది. మొత్తం 14 మందితో కూడిన జట్టు ఎంపిక చేయబడింది.ఈ సందర్భంగా కౌన్సిల్ విడుదల చేసిన ఉత్తర్వుల్లో, ఎంపికైన క్రీడాకారులు ఈనెల 17వ తేదీ నుంచి 26వ తేదీ వరకు విజయవాడలో జరగనున్న కోచింగ్ క్యాంపుకు తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొంది. అంతేగాక, జాతీయ స్థాయి పోటీల కోసం ఈనెల 30వ తేదీ కల్లా విజయవాడలో హాజరుకావాలని స్పష్టమైన సూచనలు చేసింది.ఈ పోటీల్లో రాష్ట్ర ప్రతిష్ఠను నిలబెట్టేలా ప్రదర్శన



చూపించాలని క్రీడాకారులకు కౌన్సిల్ పిలుపునిచ్చింది.

## డుడుమ డ్యాం సమీపంలో విశ్రాంతి భవనం నిర్మాణానికి శంకుస్థాపన

- ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో బస్ షెల్టర్ (విశ్రాంతి భవనం) నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు కేటాయింపు.
- జిల్లా పరిషత్ నిధులు 10 లక్షలు కేటాయించిన ఉమ్మడి విశాఖ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర.
- మండల వైస్ ఎంపిపి సిరగం భాగ్యవతి. పంచాయతీ సర్పంచ్ మిల్కీ.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 12.**ప్రజలు పడుతున్న కష్టాలను చూసి ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతం డుడుమ డ్యామ్ సమీపంలో విశ్రాంతి భవనం నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు పది లక్షల రూపాయలు కేటాయించారని మంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు సిరిగం భాగ్యవతి, వనుగుమ్మ పంచాయతీ సర్పంచ్ కిరసాని మిల్కీ అన్నారు. ఈ సందర్భంగా వారు మంగళవారం మాట్లాడుతూ.. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతమైన వనగుమ్మ పంచాయతీ సంగడ గ్రామ సమీప డుడుమ డ్యాం వద్ద, బస్సు ఎక్కే ప్రయాణికులు వర్షాకాలం, వేసవి కాలంలోను బస్ షెల్టర్ లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారని, కనీసం కూర్చోవడానికి ఎటువంటి ఆశ్రయము లేని పరిస్థితుల్లో రోడ్డు మీదనే పడి గాపులు కాస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ విషయాన్ని పలుమార్లు ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ సుభద్ర దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ సానుకూలంగా స్పందించి విశ్రాంతి భవనం నిర్మాణానికి పది లక్షల రూపాయలు జిల్లా పరిషత్ నిధులు కేటాయించారని, ఈ నేపథ్యంలోనే మంగళవారం విశ్రాంతి భవనం (బస్ షెల్టర్) నిర్మాణానికి శంకుస్థాప చేశామన్నారు. మారుమూల ప్రాంతాలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్రకు రుణపడి ఉంటామని, విశ్రాంతి భవనం నిర్మాణానికి నిధులు కేటాయించిన చైర్పర్సన్ కు ప్రాంత ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న మన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, పార్టీ జిల్లా కన్వీనర్ అరబీరు జగబంధు, సీనియర్ నాయకులు మూర్తి, గొల్లోరి దేవా, రాంప్రసాద్, రామరాజు, తిరుపతి, వైసిపి పంచాయతీ అధ్యక్షుడు రాజేంద్ర, గోపాల్, సుభాష్, బుద్దు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి-ఎస్ఐ పాపి నాయుడు

**దుంబ్రిగుడ,పెన్ పవర్, ఆగస్టు 11:**వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పాపి నాయుడు సూచించారు. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న చాప రాయి జలపాతం సమీపంలో మంగళవారం ఎస్ఐ పాపి నాయుడు, పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన దారులతో ఎస్ఐ పాపి నాయుడు మాట్లాడుతూ వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే వాహనాలు సంబంధించిన అన్ని రకాల పత్రాలు కలిగి ఉండాలని చెప్పారు. ప్రతిఒక్క వాహన దారుడు రోడ్డు సేఫ్టీ గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంతే కాకుండా వాహన దారులు గంజాయి, సారా వంటివి రవాణా చేయరాదని చెప్పారు. అటువంటి వాటికి ఎవరైనా పాల్పడితే వారికి చర్యలు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జనసేన జిల్లా అధ్యక్షుని సన్మానించిన పెదవలస జనసేన నాయకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 12:**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరాంధ్ర రూరల్ ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబును గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ సర్పంచ్ పి కృష్ణవంశీ ఆధ్వర్యంలో దుస్సాలుతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు పెదవలస పంచాయతీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.కార్యక్రమంలో జనసేన పార్టీలో కొత్తగా పెదవలస పంచాయతీ నుంచి పోత్తూరు రాజబాబునాగేశ్వరరావు, అజయ్,కృష్ణంరాజు,కె. సత్యవేణిలు పార్టీలో చేరారు. వీరికి జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పెదవలస సర్పంచ్ పి. కృష్ణవంశీ, మాజీ పిఏసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, జనసేన పంచాయతీ అధ్యక్షులు వీరోజి త్రిమూర్తులు,వార్డు మెంబర్, పేసా ఉపాధ్యక్షులు దొరబాబు,మల్లికార్జున్,వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామికం...!

- ఓటు చోరీ ప్రజలందరికీ తెలిసిందే...!
- విలువైన ఓటు చోరీకి గురికావడం ప్రజాస్వామ్యానికి చేటు
- ఎన్నికల కమిషన్ విఫలమైందన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు



**కురుపాం / పార్వతీపురం :పెన్ పవర్, ఆగస్టు-12,**భారతదేశ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, విపక్ష ఎంపీలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు అన్నారు. మంగళవారం ఆ పార్టీ ఓ బి సి జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, నియోజకవర్గం చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ తదితరులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అతి విలువైన ఓటు చోరీకి గురైందని నిరసిస్తూ ఢిల్లీలో ఈసీ కార్యాలయానికి వెళుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తో పాటు పలువురిని అరెస్టు చేయటం అప్రజాస్వామ్యం అన్నారు. ఆయా అరెస్టులను తాము ఖండిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ అరెస్టుతో ఓటు చోరీ జరిగిందని ప్రజలందరికీ తెలిసిందన్నారు. తమ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం రాజకీయ పోరాటం కాదని, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి లభించిన ఓటు హక్కును కాపాడే పోరాటం అన్నారు. భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం ప్రసాదించిన పవిత్రమైన ఓటు చోరీ అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నటువంటి రాహుల్ గాంధీని అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు.

దేశంలో ఉన్న ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకుని నాయకుల్ని ఎన్నుకొనే హక్కును బిజెపి కాలరాస్తుందని బిజెపి కి ఎన్నికల కమిషన్ ఊడిగం చేస్తూ ప్రజల్ని మోసం చేసిందని బోగస్ ఓట్లతో గెలిచిన వ్యక్తులు దేశాన్ని పాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత పౌరుడు స్వేచ్ఛగా వేసే ఓటు చోరీ అవుతుంటే ప్రశ్నించే నాయకుడిని , ప్రజల పక్షాన నిలబడే నాయకుని గొంతు నొక్కడం, శాంతియుత పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని, విపక్ష నాయకుల్ని అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు.

రాజ్యాంగం కల్పించిన ఓటు చోరీకి గురి అయిందని ఓటు చోర్ పై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం ప్రశంసనీయమన్నారు. దేశ ప్రజలు జరిగిన మోసాన్ని గమనిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఓటు చోర్ పోరులో దేశం రాహుల్ గాంధీ వెంట నడుస్తుందని అరెస్టులకు భయపడే నాయకుడు కాదని రాహుల్ గాంధీ మద్దతుగా దేశ పౌరులు నిలబడుతున్నారన్నారు.

## ఆర్టీసీలో ఆటో డ్రైవర్లకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ - జి. వామనమూర్తి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగష్టు 12 :**ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, ద్వారకానగర్ జంక్షన్‌లో ఆటో డ్రైవర్లు నిరసన ధర్నా నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల తమ ఆదాయం తగ్గిపోవడంతో, ప్రభుత్వం ప్రత్యా మ్నాయ ఆదాయ మార్గాలు కల్పించాలం టూ వారు డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. వామనమూర్తి మాట్లాడుతూ:

ఆర్టీసీలో ఆటో డ్రైవర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.వాహన మిత్ర నిధిగా ?15,000 విడుదల చేయాలి.జీవో నెం. 21, 31 లను రద్దు చేయాలి.ఆటో డ్రైవర్లకు జీవన భద్రత కల్పిం చేందుకు ప్రత్యేక జీవోలు జారీ చేయాలి.

ప్రైవేట్ సంస్థలకు ఇచ్చిన డ్రైవింగ్ లైసెన్స్ అనుమతులను రద్దు చేసి, ప్రభుత్వ ఆధ్వర్యం లో హెచ్‌ఎస్సీ డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలి.ఆటో, మోటార్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ కలిగిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. జాతీ య బ్యాంకుల ద్వారా పావల వడ్డీ రుణాలు మంజూరు చేయాలి.




ఈ ధర్నాలో యు. శివాజీ, కె. దేవుడు, రవికృష్ణ, ఈ. రాజు, బి. నూకరాజు, పి. అప్పలరాజు, శ్రీనివాసు, కె. రాము, కె. వెంకటేశు, పిపి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సభ్యులను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలి






డీఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఆగష్టు 12 :** జిల్లాలోని స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు యం.సుధారాణి సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రతీ కుటుంబం నుంచి ఒక మహిళా పారిశ్రామికవత్త రావాలనది రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మైక్రో క్రెడిట్ ప్లాన్ అమలుపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సమన్వయ సమావేశం పీడీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైక్రో క్రెడిట్ ప్లాన్ ద్వారా తయారుచేసిన ప్రణాళికల మేరకు మహిళలకు రుణాలను మంజూరుచేయాలని అన్నారు. ఒక్కో మహిళా సభ్యురాలికి రూ.1లక్ష చొప్పున రుణాలను మంజూరుచేసి, వ్యాపారవేత్తలుగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా డిజిటల్ ఎంసిపి ( మైక్రో క్రెడిట్ ప్లాన్ ) ఆన్ లైన్ ద్వారా రుణాలను మంజూరు చేయడం దీని ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. బ్యాంకు లింకేజీలను సకాలంలో మంజూరుచేయాలని సూచించారు. అందుకు తగిన విధంగా అధికారులు బ్యాంకర్లు సమన్వయం చేసుకొని మహిళా సభ్యులకు సకాలంలో రుణాలను మంజూరుచేయాలని ఆమె వివరించారు.

ఈ సమావేశంలో ఎల్.డి.ఎం ఎన్. విజయ్ స్వరూప్, బ్యాంకు కంట్రోలర్స్, డీపీఎంలు, బ్యాంకు మేనేజర్లు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానం...!

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 12 :**మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశం కొరకు ఇంటర్ లో ఉత్తీర్ణులైన విద్యార్థినుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె. సుధ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో బిఏ (ఎకనామిక్స్), బీకాం( కంప్యూటర్ అప్లికేషన్స్), బీ.ఎస్సీ ( ఫిజిక్స్,), బీ.ఎస్సీ (జువాలజీ), బీ.ఎస్సీ (మ్యాథ్స్) గ్రూప్స్ ఉన్నాయన్నారు. కళాశాల ఆవరణ లో హాస్టల్ సదుపాయం ఉందని, కళాశాలలో అనుభవైజ్ఞులైన ఉపన్యాసకుల బృందం చే బోధన చేయబడుతుందని వివరించారు. కావున ఇంటర్ ఉత్తరులైన విద్యార్థునులు పైన తెలిపిన గ్రూపులకు గాను నేరుగా కళాశాల నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలియజేశారు.



## అంతర పంటలతో రైతులకు అదనపు పాదాయం.



జీడి మామిడి తోటల్లో అంతర పంటలుగా పసుపు,అల్లం

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 12. పెన్ పవర్.** ప్రకృతి వ్యవసాయంలో భాగంగా రైతు కూలీ సంఘం సంస్థ.ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్.కార్యక్రమంలో మంగళవారం పి ఆమిటి క్లస్టర్.వంజరాపు గూడ గ్రామంలో,క్లస్టర్ ఇంచార్జ్,పి ప్రసాద్.రైతులకు అల్లం,పసుపు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీడిమామిడి తోటల్లో అంతర పంటలుగా పసుపు,అల్లం,వంటి పంటలు రైతులు వేసుకోవడం వలన అదనపు ఆదాయం వస్తుందని దాని దృష్టి రీత్యా ఆర్,వై,ఎస్,ఎస్ సంస్థ.రైతులకు అనేక విత్తనాలను పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు.అంతేకాక ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సులు ట్రైనింగు కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని ప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రవి.ఎం,టి నిర్మల, ఐ,సి,ఆర్,పి,ఎస్.లు రైతులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ పై విద్యార్థినులకు అవగాహన

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు12:** జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ సూచన మేరకు, కొయ్యూరు సీఐ వెంకటరమణ నేతృత్వంలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పి.మాకవరం జిటిడబ్ల్యూహెచ్ పాఠశాలలో విద్యార్థులకు పోలీసులు శక్తి యాప్ పై అలాగే మంచి స్పర్శ, చెడు స్పర్శ, పోక్సో చట్టం, మహిళా భద్రత, బాల్య వివాహాలు, సమాజంలో గంజాయి ప్రభావం గురించి అవగాహన కల్పించారు. మారుతున్న నేటి సమాజానికి అనుగుణంగా విద్యార్థినులు సామాజిక స్పృహ కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో మంచిని గ్రహించి, చెడును గుర్తించి, ఆ మంచిని స్వీకరించి, చెడును విస్మరించడం విద్యార్థునులు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## లంక వీధివంతెన నిర్మాణానికి రూ. 75 లక్షల ప్రతిపాదన




### మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ వెల్లడి

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 12 :** మండలంలోని నడింపాలెం పంచాయతీ, నడింపాలెం నుండి లంక వీధి, తీగలమెట్ట గ్రామాలకు వెళ్లే రహదారి మధ్యలో ఉన్న వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో, ఈ వంతెన స్థానే నూతన వంతెన నిర్మించేందుకు రూ. 75 లక్షల అంచనా వ్యయంతో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్టు మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ తెలిపారు. మంగళవారం తమ సిబ్బందితో కలిసి ఆయన శిథిలావస్థలో ఉన్న వంతెనను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- ప్రజా అవసరాల దృష్ట్యా ఈ వంతెన నిర్మాణం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతిపాదనలు పరిశీలించిన మీదట ఉన్నతాధికారులు నిధులు విడుదల చేసిన మరుక్షణమే వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

## రాజీనామా చేసిన వైస్ ఎంపీపీ స్థానంలో మరొకరిని నిలబెట్టుకోవాలి



అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 11:**హుకుంపేట మండలం వైస్ ఎంపీపీ స్థానం లో మరొకరిని నిలబెట్టుకోవాలి మండల వైసీపీ ఎంపీటీసీ సభ్యులకు సూచించిన అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

మండలంలో వైస్ ఎంపీపీగా ఉన్న ఒంటుబు ప్రియాంక రాజీనామా చెయ్యటంతో వైస్ ఎంపీపీ స్థానం. కాలిగా వుంది కావున ఆ స్థానంలో రేపు హుకుంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహిస్తామని. ఆయన తెలియజేశారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గెలుపుకు కృషి చెయ్యాలని అయన పార్టీ ఎంపీటీసీలను సూచించారు. పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేయాలని ఈ సందర్భంగా ఆయన. అన్నారు

ఈ కార్యక్రమంలో హుకుంపేట మండలం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి అనిల్ హుకుంపేట మండల ఎంపీపీ కూడా రాజబాబు అల్లూరి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు బత్తిరి రవిప్రసాద్ హుకుంపేట సర్పంచ్ సమిడా వెంకటపూర్ణిమ మండల ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రి గారి విధానం కాదు, శాస్త్రీయ విధానం కావాలి




- వైద్య విద్యను ప్రైవేటీకరించకుండా జీవోలు 107, 108లను రద్దు చేయాలి
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం

**ఎ .యు.పెన్ పవర్, ఆగస్టు 12** :ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు డాక్టర్ సీఎన్. క్షేత్రపాల్ రెడ్డి జాతీ య జెండా ఆవిష్కరించి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. క్షేత్రపాల్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో స్థాపితమై, విద్యార్థుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేస్తోందన్నారు. 1936 లో లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో ఈ సంఘం ఆవిర్భవించిందని, నేటికి 90 ఏళ్లు పూర్తి చేసుకుందన్నారు. జీవోల రద్దు పై డిమాండ్ విద్యార్థుల హక్కులను కాలరా స్తున్న జీవోలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో విద్యార్థి నాయకత్వంపై నిషేధానికి కారణమైన జీవోలు ఎవరి ప్రయోజనం కోసం తీసుకువ చ్చారో సమాజానికి తెలియజేయాలని కోరారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను కార్పొరేట్ల చేతిలోకి అప్పగించేందుకు ప్రయత్ని స్తోందని విమర్శించారు. శాస్త్రి గారి విధానం కాదు, శాస్త్రీయ విధానం కావాలి" అని వ్యాఖ్యానించిన ఆయన, విద్యార్థుల కోసం సమర్థవంతమైన విద్యా విధానం రూపకల్పనకు ప్రభుత్వాలు చొరవ చూపాలని సూచించారు.

జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు వ్యాఖ్యలు

జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం గతంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశా రు. తల్లికి వందనం పథకానికి సంబంధించి అనేక షరతుల వల్ల విద్యార్థులు లబ్ధి పొందలేక పోతున్నారని విమర్శించారు. అలాగే, ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్‌లలో ఉండే విద్యార్థుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని కోరారు. జీవో 77, 107, 108 రద్దు చేయాలి

యువగళం పాదయాత్ర సందర్భంగా జీవో నంబర్ 77 రద్దు చేస్తామన్న హామీని నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. వైద్య విద్యను ప్రైవేటీకరించకుండా జీవోలు 107, 108లను రద్దు చేయాలన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, హాస్టల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, పౌష్టికాహారం అందించాల్సి న అవసరం ఉందన్నారు. విద్యా బరువును తక్కువ చేయాలన్నారు. విద్యాబడ్జెట్ పెంపుపై హితవు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 30 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు విద్యారం గానికి కేటాయించినప్పుడే ప్రభుత్వ విద్యాసం స్థలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయ పడ్డారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఈ. శేఖర్, ఉపాధ్యక్షులు జే. అభిషేక్, సహాయ కార్యదర్శి హేమానంద్, మౌనిక, కోశాధికారి భవాని, కార్యవర్గ సభ్యులు గ్రేస్ ప్రకాష్, శివరాజ్ కుమార్, విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యువజన దినోత్సవ 2025 గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 12 :**

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సమగ్ర ప్రచార మరియు అవగాహన కార్యక్రమాల (ఐఈసీ క్యాంపెయిన్-2025) గోడపత్రికను అల్లూరి... జిల్లా కలెక్టర్ ఎ ఎస్.దినేష్ కుమార్ తన కార్యాలయంలో ఆవిష్క రించారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడు తెలిపారు,

జిల్లా వ్యాప్తంగా రెండు నెలల పాటు ప్రచార అవగాహన కార్యక్రమాలు యువతను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాలు చేపట్టానన్నట్లు తెలియజేశారు, లైంగికంగా సంక్రమించే హెచ్ఐవీ/ఎయిడ్స్, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సాధారణ ప్రజల జ్ఞాన స్థాయిలు పెంపు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. జానపద ప్రదర్శనలు, ఫ్లాష్మాబ్స్, మురికివాడల్లో ప్రచారం వంటివి చేయనున్నారు. 200 గ్రామస్థాయి సమావేశాలు, 20 సైకిలు యాత్రలు, 700 హౌస్ హొల్డు కార్యకలాపాలు, 20 జానపద ప్రదర్శనలు, 400 పాఠశాలలు, 86 కళాశాలల్లో రానున్న రెండు నెలల వ్యవధిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు



తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడు, జిల్లాఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్, కిరణ్ కుమార్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి.ఎన్ ప్రతాప్, ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఉద్యోగులు క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ రామచందర్, జిల్లా ఆరోగ్య పర్యవేక్షకులు యం. సంజీవ్ పాత్రుడు, డేటా మేనేజ్మెంట్ మరియు డాక్యుమెంటేషన్ ఆఫీసర్ చిరంజీవి, లింక్ వర్కర్ స్కీం, స్వచ్చంద సంస్థల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో నీటి సంఘం చైర్మన్ మృతి

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 12:** మండలంలోని మంప పంచాయతీ, గంగవరం గ్రామానికి చెందిన నీటి సంఘం చైర్మన్ గొల్లపల్లి చిన్నారావు (56) మంగళవారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. గొల్లపల్లి చిన్నారావు మృతితో ఆయన కుటుంబ సభ్యులు, పలువురు రైతులు, స్థానిక రాజకీయ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.



# 12 వ వార్డు లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం





**లీలసుందరయ్య నగర్ అంగన్వాడీ కేంద్రంలో నులిపురుగుల మందులు పంపిణీ**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 12:** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు.ఆదేశాల మేరకు12 వ వార్డు లీలాసుందరయ్యనగర్ లో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రంలో బాల,బాలికలు అందరికీ కూడా సచివాలయం ఏఎన్ఎం కనకమహాలక్ష్మి, ఆశా వర్కర్ చంద్రకళ, అంగన్వాడి టీచర్లు పూర్ణ , కామేశ్వరి మరియు పిల్లల యొక్క తల్లిదండ్రులు అలాగే గ్రామ పెద్దల సమక్షంలో నులిపురుగుల మందులు లీలాసుందరయ్యనగర్ గ్రామ అధ్యక్షులు మరియు విశాఖ టీడీపీ పార్లమెంట్ కమిటీ జిల్లా కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు.పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో రవి,బాల, నాగరాజు.ఏఎన్ఎం టీచర్ల నులిపురుగుల మందులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# “హర్ ఘర్ తిరంగా” బైక్ ర్యాలీ ఉత్సాహంగా నిర్వహణ





**జాతీయ భావం, పౌర బాధ్యతపై కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్టణం, ఆగస్టు 12 :**దేశభక్తి, జాతీయ గౌరవం మరియు పౌర బాధ్యతను ప్రతీ పౌరుడిలో నాటేందుకు విశాఖపట్టణంలో “హర్ ఘర్ తిరంగా” బైక్ ర్యాలీను మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. బీచ్ రోడ్డులో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు జరిగిన బైక్ ర్యాలీలో, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ బెటాలియన్లతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. “భారత మాతాకీ జై”, “హర్ ఘర్ తిరంగా” నినాదాలతో బైక్ ర్యాలీ గంఘనంగా సాగింది. కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడు తూ, “దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయు ల సేవలను స్మరించుకుంటూ, వారి బాటలో పయనించాలి. మాతృభూమి రుణం తీర్చే దిశగా ప్రతి పౌరుడూ తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి,” అని పిలుపునిచ్చారు. దేశాన్ని ప్రేమించడమంటే కేవలం సరిహద్దుల్లో సేవ చేయడం మాత్రమే కాదు, సాధారణ జీవితం నుంచే దేశానికి సేవ చేయవచ్చని ఆయన తెలిపారు. “నగరాన్ని శుభ్రంగా ఉంచడం, పన్నులు క్రమం తప్పకుండా చెల్లించడం, తోటి పౌరులను గౌరవించడం వంటి చిన్నచిన్న చర్య ల ద్వారా కూడా దేశానికి తిరిగి ఇవ్వవచ్చు,” అని కలెక్టర్ వివరించారు. అలాగే, రాజ్యాంగం కల్పించిన హక్కులతోపాటు మన ప్రాథమిక విధులను పాటించడంలో ఉన్న ప్రాముఖ్యతను కలెక్టర్ హైలైట్ చేశారు. “మన దేశ జెండా రూపొందించిన ఘనత తెలుగు వ్యక్తి పింగళి వెంకయ్యకు చెందుతుంది. ఇది ప్రతి తెలుగు వారికి గర్వకారణం” అని



తెలిపారు. ఈ సందర్భంగా యూసీడీ, ఐసీడీఎస్, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “హర్ ఘర్ వస్త్ర ప్రదర్శన మేళా”ను కలెక్టర్ సందర్శించి, ప్రదర్శిత వస్తువులను పరిశీలించారు. బైక్ ర్యాలీ అనంతరం విద్యార్థు లు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహ విద్యార్థులు ‘థింసా’ నృత్యం, గాజువాక విద్యార్థులు ‘భరతనాట్యం’ ప్రదర్శనలతో జాతీయ భావాన్ని వికసింపజేశారు. దేశభక్తి గీతాలపై చేసిన ప్రదర్శనలు వీక్షకుల ప్రశంసలు పొందాయి.

ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారిణి జె. మాధవి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె. రామారావు, బెటాలియన్ కమాండెంట్ భగత్ సింగ్, డివిజనల్ పీఆర్వో డి. నారాయణరావు, టూరిజం అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు



**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, పెన్ పవర్,ఆగస్టు 12:** విధినిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు.

ఐసిడిఎస్, వైద్యా ఆరోగ్య శాఖల పురోగతి పై కలెక్టరేట్ నుండి మంగళవారం వీడికాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. మండలాల వారీగా పనితీరుపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధినిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, సమస్యాత్మక అంగన్వాడీలపై దృష్టి సారించాలని, అంగన్వాడీల్లో డేటా ఎంట్రీ తప్పులు, దిద్దుబాట్లు లేకుండా ఎంట్రీ వేగవంతం చేయాలన్నారు. ఎంపిడిఓలు, సిడిపిఓలు, సూపర్వైజర్లు, సచివాలయాలు, అంగన్వాడీలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి నెలా సమస్యాత్మక అంగన్వాడీలు సందర్శించి డేటా అందజేయాలన్నారు.

అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్స్ తో సమీక్షించి పనులపై, లో బర్త్ వెయిట్ పై ఆరాతీశారు. వెయిట్ తక్కువ ఉన్న వారికి వెయిట్ పెంచడానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారో ఆరాతీశారు. లో బర్త్ వెయిట్ ఉన్న పిల్లల డేటా అప్డేట్గా ఉండాలన్నారు. అనంతగిరిలో చిన్నారి మరణంపై ఎంపిడిఓ ఎంక్వయిరీ చేసి నివేదిక అందజేయాలన్నారు. మెడికల్ ఆఫీసర్, అంగన్వాడీ, ఎఎన్ఎమ్ లు, ఆశా అందుబాటులో ఉన్నా ఇలా జరగడం సరికాదని, ఇటువంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినప్పుడు గర్భిణీలు, పిల్లలు వచ్చేలా ఎఎన్ఎమ్ లు, ఆశా వక్కర్స్ చూడాలన్నారు. ఇమ్యూనైజేషన్ నిర్వహణపై మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణ ఉండాలన్నారు. స్కూల్ హెల్త్ నిర్వహణపై సమీక్షించి పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించాలన్నారు. నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో జ్వరాలతో సంభవించిన మరణాలపై సమీక్షించగా జిల్లా మలేరియా అధికారి వివరించారు.

సమావేశంలో గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో అన్ని సచివాలయాలలో బంగారు కుటుంబాలలో అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి వారిని మార్గదర్శులు దత్తత తీసుకోనేట్లు కార్యాచరణ చేపట్టాలి. ఈ కార్యక్రమంలో ఎవరికీ ఏ విధమైన ఒత్తిడి లేదు.

– పి4 నీడ్ అసెస్మెంట్ సర్వే నూటికి నూరు శాతం తొందరగా పూర్తి చేయాలి. అందరూ ఎంపిడిఓ లకు మార్గదర్శిల జాబితా, బంగారు కుటుంబాలు జాబితా లను తెలియజేయమని సిపిఓని ఆదేశించారు.

ఈ సమావేశంలో రంపచోడవరం ఐటిడి ఏపిఓ కె. సింహచలం, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి.విశ్వేశ్వర నాయుడు, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎంవివిఎస్ లోకేశ్వర రావు, సిపిఓ పి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా ట్యూటర్లకు శిక్షణ

ఏకలవ్య ఫౌండేషన్ సీఈఓ సీసా రత్న కుమారి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 12.**విద్యార్థుల విద్యా ప్రగతిని పెంపొందించేందుకు, బోధన నాణ్యతను మెరుగుపరచేందుకు సమకాలీన బోధనా సవాళ్లను ఎదుర్కొనే మార్గాలను చర్చించేందుకు మంగళవారం ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా ట్యూటర్ల సమావేశం ఏర్పాటు చేసినట్లు ఏకలవ్య ఫౌండేషన్ సీఈఓ సీసా రత్న కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమావేశంలో విద్యా సమన్వయకర్తలకు సృజనాత్మక బోధనా పద్ధతులు, పాఠ్యాంశాలలో నాణ్యత పెంపు, విద్యార్థుల చురుకుదనాన్ని ప్రోత్సహించే మార్గాలను ట్యూటర్లుకు వివరించామన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ కోఆర్డినేటర్స్ వెంకటరమణ, వహీద్ ట్యూటర్లకు శిక్షణ ఇస్తూ.. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి అవసరాన్ని, విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బోధనలో మార్పులు చేయడం ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా ట్యూటర్లకు వివరించారన్నారు. ఈ సమావేశంలో మండలంలో గల 35 గ్రామాలు నుండి ట్యూటర్లు పాల్గొనట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సిబ్బంది నాగరాజు, జగన్నాధం పడాల్, తదితరులు పాల్గొన్నారు.






# చదువుతోపాటు ఆటల్లో ఆణిముత్యం దివ్యాంగ గిరి పుత్రుడు.

**రాష్ట్రస్థాయి పోటీ లో పతాకాలు సాధించిన.కిలక సమీర్.**





**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 12. పెన్ పవర్.** మండలంలో దుడ్డుఖల్లు గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న, విద్యార్థి కిల్లక. సమీర్,జిల్లా స్థాయిలో విజయం సాధించి ఎంపిక కాగా,రాష్ట్రస్థాయి పోటీల్లో మూడు పథకాలు సాధించి తన ఉనికిని చాటుకున్నందుకు,తన తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది మరియు స్నేహితులు,తీరని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ మేరకు వివరాల్లోకి వెళితే, మారుమూల కొండ శిఖర గద్రజోల గిరిజన గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసి కుటుంబంలో పుట్టిన,కిల్లక.

సమీర్(దివ్యాంగుడు)విద్యార్థదుడ్డుఖల్లు ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతూ,చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ప్రాముఖ్యత సాధించాలని పట్టుదలతో.ఇటీవల జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా ఈనెల 9న విశాఖపట్నంలోజరిగే పారా స్పోర్ట్స్ లో మూడు విభాగాలు,(1)జావిలిన్ త్రో(2)లాంగ్ జంప్(3)100 మీటర్లు రన్నింగ్ లో పాల్గొని విజయం సాధించి,ఒక బంగారు పతకం,రెండు సిల్వర్ పథకాలను దక్కించుకున్నాడ రాబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి,శంకర్రావు.పీ డి.బి,సురేష్ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి సమీర్ పథకాలు సాధించినందుకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

# ఎండాడ 100 కోట్ల భూ కుంభకోణంపై సీబీఐ, ఈడీ విచారణ జరపాలి

**జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ డిమాండ్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 12** :విశాఖ నగరంలోని ఎండాడలో జరిగిన 100 కోట్ల రూపాయల విలువైన భూ కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ విచారణ చేపట్టాలని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవా రం స్థానికంగా విలేకరులతో మాట్లాడిన ఆయన, సర్వే నెం.14/1లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కుమ్మక్కై ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టా రని ఆరోపించారు.ఈ భూమికి సంబంధించి 17 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినందున, ఇది మనీలాండరింగ్ కోణంలోనూ దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని, అందుకే ఈడీ రంగంలోకి దిగాలని ఆయన అన్నారు. 2020 వరకు ఇది ప్రభుత్వ భూమిగా నమోదై ఉండగా, అకస్మాత్తుగా ప్రైవేట్ భూమిగా ఎలా మారిందో అనుమానాస్పదంగా ఉందని అన్నారు. సిసిఎల్ఎ కేసు పెండింగ్‌లోనే ఈ భూమికి సంబంధించిన కేసు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సిసిఎల్ఎ వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఆ విషయం గోప్యంగా ఉంచి ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులు హక్కులు క్లెయిమ్ చేసినట్లు తెలిపా రు. అందులో ఇద్దరి మధ్య రాజీ కుదిరి ఒకరికి భూమిని అప్పగించిన తీరుపై ప్రశ్నలు ఎదురవు తున్నాయని చెప్పారు. ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే, డాక్యుమెంట్లు పరిశీలించి భూమిని రక్షించాల్సిందిగా పేర్కొన్నారు.

అమరావతిలోని కీలక అధికారుల ఒత్తిడి మేరకే ఈ భూమిని 22ఏలో తొలగించినట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర పేరు ప్రముఖంగా వినిపిస్తోందని, దీనిపై కూడా విచారణ జరపాల ని డిమాండ్ చేశారు. అప్పట్లో విశాఖ జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా పనిచేసిన హరేంద్ర ప్రసాద్ 100 గజాల టిడిఆర్ ఫైల్‌పై సంతకం చేయకపోవడాన్ని గుర్తు చేశారు.ఈ భూ కుంభకోణాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి లేఖ ద్వారా తీసుకెళ్లినట్లు మూర్తి తెలిపారు. రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కూడా అధికారులు, రాజకీయ నాయకుల అనైతిక పొత్తును బయటపెట్టాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.సైనిక అధికారికి భూమి ఎలా సాధారణంగా హవాల్దార్ స్థాయి వరకు ఉన్న రిటైర్డ్ సైనికులకు మాత్రమే భూములు మంజూరు చేయాల్సిన నిబంధన ఉండగా, జాయింట్ కమిషన్ ఆఫీసర్ అయిన బాలిరెడ్డికి భూమి ఎలా ఇచ్చారో తెలియదన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన వ్యక్తికి విశాఖలో భూమి ఎందుకు కేటాయించారని ప్రశ్నించారు.

ఈ వ్యవహారమంతా కాల్ చేసేందుకు డాక్యు మెంట్లు ట్యాంపరింగ్ చేసి అక్రమ మార్గాలు అనుసరించారని, అందువల్ల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు.




# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి- డీఎస్పీ ఆర్. గోవిందరావు





**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విజయనగరం, ఆగష్టు 12:** జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ (ఐపిఎస్) గారి ఆదేశాల మేరకు, విజయనగరం పట్టణంలోని ఎం.ఎస్.ఎన్ జూనియర్ కళాశాలలో శక్తి యాప్,%న% గంజాయి, మత్తుపదార్థాలు, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమా నికి మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ ఆర్. గోవిందరావు ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మత్తుపదార్థాలు జీవితాలను నాశనం చేస్తాయని హెచ్చరించారు. శక్తి యాప్ వినియోగంపై విద్యార్థులకు అవగా హన కల్పించారు. ఆపదలో ఉన్న మహిళలు లేదా యువతులు శక్తి యాప్‌లోని ఎస్ ఓ ఎస్ ఫీచర్ ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని వివరించారు.ఈవ్ టీజింగ్ వంటి సామాజిక దుష్ప్రవర్తనలపై కఠిన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. మైనర్లపై లైంగిక వేధింపు లు జరిగినట్లయితే పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు తప్పవని తెలిపారు. గంజాయి వాడకంపై అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత సమా చారం తెలిసినట్లయితే డయల్ 100, 112 లేదా 1972 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.విద్యార్థులు మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటిని సాధించేందుకు కృషి చేయాలని, చదువుపై దృష్టి సారించాలని, సోషల్ మీడియా ప్రభావానికి లోనుకాకుండా ఉండాలని డీఎస్పీ ఆర్.గోవిందరావు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ జి. శిరీష, 1వ పట్టణ ఎస్ఐ బి. దేవి, శక్తి టీం సభ్యులు, కళాశా ల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్రెల,మొండిగెడ్డలో పంచాయతీల్లో వైసీపీ గ్రామ కమిటీల ఏర్పాటు






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఎంపీపీ బోయిన కుమారి, వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం జర్రెల మరియు మొండిగెడ్డ పంచాయితీలలో వైసిపి నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.జర్రెల పంచాయితీ కమిటీలో అధ్యక్షులుగా కరణం గోపాల కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా జోబా స్వామి నాధం,రైతు విభాగం అధ్యక్షులుగా వంతల రాజేశ్వరరావు,రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా గెమ్మెల సూరిబాబు,మహిళా విభాగం అధ్యక్షురాలుగా అడపా లోవ లక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ ఏర్పాటు అనంతరం "బాబు షూరిటీ – మోసం గ్యారంటీ" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎం.పి.పి లోత దేముడు,ప్రధాన కార్యదర్శి: వంతల చంటిబాబు వైసీపీ నాయకులు రీమల బాలకృష్ణ,పాతూను లక్ష్మణ్, ముప్వల చిన్నబ్బాయి, లువ్వబు సత్తిబాబు, సింహచలం, పాస్టర్ హనోక్ జీకే వీది మాజీ వైసిపి అధ్యక్షులు అడపా విష్ణుమూర్తి, సీనియర్ నాయకులు కంకిపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు. మొండిగడ్డ గ్రామ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

# సుజన కోట పంచాయతీ నిధుల అవకతవకలపై విచారణ చేపట్టాలి



- సుజన కోట పంచాయతీలో 47 లక్షల నిధుల ఖర్చుల వివరాలు వెల్లడించాలి.
- మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం సమర్పణ.
- సుజన కోట పంచాయతీ ఉప సర్పంచ్ బి రుక్మిణి, వార్డు సభ్యులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 12.** మండలంలో గల సుజనకోట పంచాయతీలో ప్రభుత్వం కేటాయించిన 47 లక్షల నిధులు ఖర్చుల వివరాలను వార్డు సభ్యులను తెలియకుండా ఏవిధంగా ఖర్చు పెట్టారని, వాటి వివరాలు వెల్లడించాలని డిప్యూటీ ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించమని పంచాయతీ ఉప సర్పంచ్ బి రుక్మిణి, వార్డు మెంబర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. సుజనకోట పంచాయితీ వార్డు మెంబర్లుగా గెలిచి నాలుగు సంవత్సరాల పైబడి అవుతున్నప్పటికీ గ్రామపంచాయతీ సెక్రటరీ పంచాయతీ నిధుల ఖర్చులపై సమావేశము కాని తీర్మానం కాని చేసిన దాఖలలు లేవన్నారు. ఈ విషయమై పంచాయతీ వాసి మండల అభివృద్ధి అధికారికి వివరణ కోరగా పంచాయతీలో సుమారు 47 లక్షలు కేటాయించినట్లు సమాచారం ఉందని, అయితే వార్డు మెంబర్లతో చర్చించి తీర్మానాలు లేకుండా ఎలా ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. నిధుల విషయమై రెండు మూడు రోజులలో పది మంది వార్డు సభ్యుల ఇళ్లలోకి సెక్రటరీ వెళ్లి తీర్మానాలపై సంతకాలు పెట్టాలని ఒత్తిడి తీసుకు వస్తున్నారన్నారు. నిధుల అవకతవకలపై మండల అభివృద్ధి అధికారి తక్షణమే విచారణ చేపట్టి నిజ నిజాలు ప్రజలకు తెలియపరచాలని కోరమన్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు, 5వ వార్డు సభ్యులతో పాటు ప్రభాకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కురుపాం మండలం కిచ్చాడ గ్రామంలో కింగ్ కొబ్రా హల్చల్...

- పరుగులు పెట్టిన గ్రామస్తులు..

**కురుపాం , పెన్ పవర్, ఆగస్టు- 12** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం కిచ్చాడ గ్రామంలోని మంగళవారం ఉదయం ఆగురు శివ ఇంట్లో ఉన్న బాత్రూం డోర్ తెరిచేసరికి కింగ్ కొబ్రా ఉండటంతో భయంతో కేకలు వేస్తూ పరుగులు తీసాడు.

వెంటనే కురుపాం ఫారేస్ట్ రెంజర్ గంగరాజుకి సమాచారం ఇవ్వడంతో అతను వెంటనే స్పందించి విజయనగరం నుంచి స్నేక్ అధికారులను పిలిపించి కింగ్ కొబ్రాను పట్టి అడవి వదిలారు.

కింగ్ కొబ్రా పామును చూడటానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో రావడంతో ఒక పక్క ఫారెస్ట్ అధికారులు ఇంకో పక్క పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు.

ఈ సందర్భంగా ఫారేస్ట్ రేంజర్ గంగరాజు మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా 13 అడుగులకు పైగా కింగ్ కోబ్రా పామును పట్టి ఎవరికీ ఎటువంటి అపాయం రాకుండా ఉండాలనే ఉద్దేశంతో అడవిలో వదిలినట్లు తెలిపారు.

ఇలాంటి విషపూరితమైన పాములు ఎక్కడ కనిపించినా సమాచారం అందజేయాలని ఫారెస్ట్ రేంజర్ గంగరాజు ప్రజలకు సూచించారు.



# విజయనగరం జిల్లా పోలీసులపై జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కీలక ఆదేశాలు






**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఆగస్టు 12** :విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్, నూతన క్రిమినల్ చట్టాలకు అను గుణంగా క్రిమినల్ కేసుల్లో నిర్దిష్ట కాల పరిమి తిలో అభియోగ పత్రాలు (చార్జ్‌షీట్లు) దాఖలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించా రు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీఐలు, డీఎస్పీలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహిం చిన ఎస్పీ, కేసుల దర్యాప్తు వేగవంతం చేయా లని, న్యాయస్థానాల్లో ఫలితాలు పొందేందుకు సమగ్రంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఎస్పీ మాట్లాడుతూ, ఘనమైన శిక్షలు (10 సంవత్సరాలు కంటే ఎక్కువ) విధించే కేసుల్లో 90 రోజుల్లోగా, తక్కువ శిక్షల (10 సంవత్స రాల లోపు) కేసుల్లో 60 రోజుల్లోగా అభియోగ పత్రాలు దాఖలు చేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించిన ఆయన, దర్యాప్తు ఆలస్యానికి కారణాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు.అలానే, మెడికల్, రెవె న్యూ, ఫోరెన్సిక్ రిపోర్టులు తదితర అంశా లను త్వరితగతిన సమకూర్చేందుకు ప్రత్యేక అధికా రుల నియామకాన్ని పరిగణనలోకి తీసుకోవాల ని సూచించారు. దర్యాప్తు వివరాలను ఈ-సాక్ష్య మరియు సీసీటీఎంఎస్ వ్యవస్థ ల్లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆదేశించా రు.పోక్సో కేసుల విషయమై, బాధితురాలి వయస్సును నిర్ధారించేందుకు పంచాయతీ లేదా మున్సిపల్ కార్యాలయాల నుండి జారీ అయిన పత్రాలను మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాల ని స్పష్టం చేశారు. అభియోగ పత్రాలు దాఖలు చేసేముందు కేసుకు సంబంధించిన పత్రాలు పూర్తిగా పరిశీలించాలని, న్యాయస్థానాల్లో ప్రాసిక్యూషన్ సక్రమంగా జరుగుతుందో లేదో తరుచూ పరిశీలించాల్సిన అవసరముందని తెలిపారు.సాక్ష్యాధారాలు సమర్థవంతంగా దాఖలు చేయడం, సాక్షులను కోర్టుల్లో హాజరయ్యేలా చూసుకోవడం ద్వారా నిందితులు శిక్షించబ డేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యారెడ్డి, చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు సహా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అపోల్లో టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఉచితవైద్య సహాయం

**18002031066 టోల్ ఫ్రీ నెంబర్ తో క్యాన్సర్ రోగుల కోసం అపోలో ముందడుగు**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 12:** క్యాన్సర్ రోగం అనుమానితులు,క్యాన్సర్ రోగం తో బాధపడుతున్న వారు,అలాగే చికిత్స అంతరం మందులు తీసుకుంటున్న వారి కోసం దేశంలో మొదటిసారిగా ఆరిలోవ అపోలో ఆసుపత్రి
టోల్ ఫ్రీ నెంబర్ ను మంగళవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా అపోలో కాన్సర్ వైద్యులు మాట్లాడుతూ వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే ఎటువంటి ప్రమాదం లేకుండా క్యాన్సర్ నుండి బయటపడవచ్చుని చాలామందికి అవగాహన ఉన్నప్పటికీ క్యాన్సర్ లక్షణాలు కనిపించినా,అస్పత్రి
వైద్యులను సంప్రదించడానికి చాలామంది ముందుకు రావడం లేదన్నారు. వ్యాధి లక్షణాలు ముదిరి,కాన్సర్ అడ్వాన్స్ స్థాయి కి చేరుకొన్న రోగులు ఆలస్యం గా అస్పత్రి కి రావడం వల్ల వారి ప్రాణాలకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతు%శీ%దన్నారు. ఇటువంటి వారి కోసం ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఎంతగానో ఉపయోగపడుతుందని క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు.టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తమను సంప్రదించి వివరాలు వెల్లడిస్తే,రోగ అనుమానితులుగా గుర్తించే వారికి ఆసుపత్రి వద్ద పరీక్షలు చేయడానికి వీలవుతుందని
తద్వారా ప్రారంభ దశలోనే క్యాన్సర్ గుర్తించడానికి
మార్గం సుగమనం అవుతుందన్నారు.అలాగే
చికిత్స తీసుకొని ఇంటి వద్ద మందులు వాడుకుంటున్న వారు ఏవైనా శారీరక ఇబ్బందులు ఎదురైన, సందేహాలు వున్న టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సహాయం పొందడానికి వీలవుతుందన్నారు.టోల్ ఫ్రీ నెంబర్ 1800 203 1066 అన్నివేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. అపోలో కాన్సర్ విభాగం వైద్యులు డాక్టర్ ఎమ్ పి ఎస్ చంద్ర కళ్యాణ్,డాక్టర్ పి.నిరంజన్,డాక్టర్ కె.ధీరజ్, డాక్టర్ రాజేష్ రెడ్డి,డాక్టర్ వి ప్రదీప్,సి ఓ ఓ డాక్టర్ కృష్ణ ప్రసాద్ పాల్గున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్.

- కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 12. పెన్ పవర్.** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే తోయక,జగదీశ్వరి.ఎలక్షన్ ముందు నియోజకవర్గంలో ప్రజలకు మీకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అని హామీ ఇచ్చి.ఆ మాటకు ఏమాత్రం మాట తప్పకుండా జవదాటకుండా ఏదో రూపంలో నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఆదుకుంటుందనేదానికి ఇదే నిదర్శనం.కురుపాం మండలం,కురుపాం గ్రామానికి చెందిన బెంకిలీ,శివునాయుడు గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వారికి తక్షణమే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 48,079/-ల ఆర్థిక సహాయం మంగళవారం నాడు తన క్యాంప్ కార్యాలయంలో చెక్కును ఆమె అందజేశారు ఈ కార్యక్రమంలో కురుపాం మండల కన్వీనర్ కె.వి కొండయ్య. మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు.నాయకులు,భూషణ్ రావు.సురేష్ చంద్ర. రమణమూర్తి.తదితరులు పాల్గొనరు.

# గంటాపై 2009 ఎన్నికల కేసు కొట్టివేత



**భీమిలి, పెన్ పవర్ ఆగస్టు 12 :** 2009 సార్వత్రిక ఎన్నికల సమయంలో దాఖలైన కేసులో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు భారీ ఊరట లభించింది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన అభియో గాలపై విజయవాడలోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు విచారణ నిర్వహించి, మంగళవా రం తుదితీర్పు ఇచ్చింది. గంటాపై ఉన్న అభి యోగాలు రుజువు కాలేదని పేర్కొంటూ, కేసును కొట్టివేసింది.ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా గంటా శ్రీనివాసరావు 2009లో అనకాపల్లి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఓటర్లకు రాయితీలు అందిస్తున్నారన్న అనుమానంతో అనకాపల్లి టౌన్ పోలీసులు 27 క్రికెట్ కిట్లు, 3 చీరలు, ప్రచార సామగ్రిని సీజ్ చేసి, క్రైమ్ నంబర్ 133/2009 కింద, ఐపీసీ 171, 511 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు. అయితే, తాజా విచారణలో అభియోగాలకు తగిన ఆధారాలు లేవని కోర్టు పేర్కొంది. అభి యోగాలు నిరూపణ కాకపోవడంతో, గంటా శ్రీనివాసరావుపై ఉన్న కేసును కొట్టి వేసింది. ఈ విషయాన్ని సీనియర్ న్యాయవాది ఉగ్గిన సూర్యనారాయణ మీడియాకు వెల్లడించారు.

# జీకే వీధిలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యులు వంతల దేవదాస్ పర్యటన





**పలు ప్రభుత్వ కార్యాలయాల సందర్శన**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్.టి,ఎస్.సి. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాస్ గూడెం కొత్తవీధిలో మంగళవారం పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంను పరిశీలించిన ఆయన, ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ కట్టడాలు నిర్మూలనకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం, గృహ నిర్మాణ శాఖ, వెలుగు కార్యాలయం, ఎంజీఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయాలను సందర్శించి, ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అభివృద్ధి పనుల పురోగతిపై సమాచారం తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు నేరుగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ రీమెలా రాజేశ్వరి,బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరి శేఖర్,బీజేపీ సీనియర్ నాయకులు అనిల్, రీమల పాల్,టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కోర్ర బలరాం,టీడీపీ సీనియర్ నాయకుడు మొట్టడం రామకృష్ణ,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్,బీజేపీ జిల్లా నాయకుడు బోండ్ల చిరంజీవి,జనసేన ప్రధాన కార్యదర్శి మార్కుపండ ఈశ్వరరావు జిల్లా ఐటీ కన్వీనర్,లకే రామచంద్రుడు %-% పీసా కమిటీ ఉపాధ్యక్షుడు, రామ్ కిరణ్, మొట్టడం లక్ష్మణ్, లకే రాము, వెంకట్, లకే ప్రసాద్ %-% బీజేపీ మండల నాయకులు పలు శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.ప్రజలకు నేరుగా మేలు చేకూరే విధంగా ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా చూస్తామని, తగిన పర్యవేక్షణ చేపడతామని విజిలెన్స్ సభ్యుడు వంతల దేవదాస్ స్పష్టం చేశారు.

# పశ్చిమ ఎమ్మెల్యే గణబాబును కలిసిన నాయి బ్రాహ్మణలు సంఘం







**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 12 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం కార్యాలయంలో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబుని కంచరపాలెం జోనల్ కి చెందిన నాయ బ్రాహ్మణ సేవ సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో సెలూన్ షాపులకి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇచ్చిన నందుకు కృతజ్ఞతతో పాటు అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ముసిడిపల్లి రమణ, అధ్యక్షులు ఇప్పిలి మల్లేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు మల్లువలస రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాజన మోహన్, పైడిరాజు, సీనియర్ సభ్యులు సన్యాసిరావు, సత్యనారాయణ, లక్ష్మణరావు, ధనంజయరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శోభన్ బాబు "వీరాభిమన్యు" సినిమాకు 60 ఏళ్లు పూర్తి





**శోభన్ బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సభ్యులు**

**శోభన్ బాబు సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు**

**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 12 :** నటభూషణ్ శోభన్ బాబు టైటిల్ రోల్లో నటించిన అద్భుత పౌరాణిక చిత్రం, బ్లాక్ బాస్టర్ వీరాభిమన్యు సినిమా విడుదలై నేటికి 60 ఏళ్లు పూర్తయిందని, చలన చిత్రం చరిత్రలోనే గొప్పచిత్రం వీరాభిమన్యుమని శోభన్ బాబు సేవాసంఘం అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. జీవీఎంసీ 90వ వార్డు, గోపాలపట్నంలో వీరాభిమన్యు చిత్రం విడుదలై 60 వసంతాలు పూర్తయిన సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా శోభన్ బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నందవరపు సోములు మాట్లాడుతూ శోభన్ బాబు సినిమా రంగంలో నటుడిగా ఎదుగుతున్న సమయంలో వచ్చిన మంచి అవకాశం వీరాభిమన్యు అందులో పౌరాణిక సినిమా అంటే డైలాగ్స్ బిన్నంగా ఉండాలని, నటనకి సవాలు విసిరే పాత్ర వీరాభిమన్యు అగ్రనటుల నడుమ ముఖ్యపాత్ర శోభన్ బాబుదని, ఈ చిత్రం కోసం ఎంతో వైవిధ్యమైన నటనా కౌసల్యము ప్రదర్శించాడని తెలిపారు. 1965 ఆగష్టు 12వ తేదీన విడుదలైన వీరాభిమన్యు 32 కేంద్రాలలో విడుదల కాగా 30 కేంద్రాలలో 50 రోజులు ప్రదర్శింపబడింది. 12 కేంద్రాలలో శతదినోత్సవం జరుపుకోవడం ఈ సినిమా విజయానికి గొప్ప విజయానికి నిదర్శనమని అన్నారు. అనంతరం గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు ప్రసంగిస్తూ ఈ చిత్రంలో ఎన్.టి. రామారావు కృష్ణుని పాత్ర అతనికి వెన్నతో పెట్టిన విద్యని, చిత్రం చివరిలో శ్రీ కృష్ణుడు విశ్వరూపం ప్రధాన ఆకర్షణగా నిలిస్తుందని, పౌరాణిక చిత్రాలలో రామారావుతో నటించాలంటే ఎంతో తపస్సు చేసి ఉండాలని, ఆయన ప్రక్కన నటించడం అంటే అంత ఈజీ కాదు..అయినా శోభన్ బాబు అతనితో సభాష్ అనిపించుకున్నట్లు నటించాడు. మహాభారతంలో కురుక్షేత్ర ఘట్టం ముఖ్యమైనదని, అందులో పద్మవ్యూహం ఘట్టం అమోఘం అద్భుతం నేటి బాహుబలి చిత్రం యుద్ధం సీన్స్ కి స్ఫూర్తి నాటి బాహుబలి "వీరాభిమన్యు" చిత్రంలో పద్మవ్యూహం సీన్స్, ఇప్పటి గ్రాఫిక్స్, టెక్నాలజీ లేని సమయంలో 60 ఏళ్ల క్రితం నాటి ఫోటోగ్రఫీ, టెక్నియన్స్ ఎంతో అద్భుతంగా తెరకెక్కించారు. ఆ సన్నివేశాలలో శోభన్ బాబు నటన శిఖరాగ్రస్థాయికి చేరుకున్నది. ఆ నాటి పెద్దల ప్రశంసలు పొందాడు. నటనలో చురుకుతనం, వీరత్వం కలగలిపి వీరాభిమన్యుడుగా వీరత్వంతో కూడిన7 నటనతో తెలుగువారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు. భార్యగా ఉత్తర పాత్రలో కాంచన నటన ఆమె ఎదుగుదలకు తోడ్పడింది. శోభన్ బాబు చిత్రరంగంలో స్థిర పడటానికి వీరాభిమన్యు చిత్రం ఎంతగానో దోహదపడింది. ఈ చిత్రానికి సముద్రాల పాటలు అందించగా స్వరకల్పన కె.వి.మహదేవన్ మరచిపోలేని సంగీతాన్ని అందించారు. నేటికి అదుగో నవలోకం, రంభా ఊర్వశీ తలదన్నే పాటలు ఆనాడు మారు మ్రోగాయి. ఆనాటి మేటి దర్శకులలో ఒకరైన వి.మధుసూధనరావు తనదైన బాణీలో ఈ పౌరాణిక చిత్రాన్ని అద్భుతముగా మలిచారని అన్నారు. ప్రధాన కార్యదర్శి గోరకల రామదాసు ప్రసంగిస్తూ వీరాభిమన్యులో యుద్ధ దృశ్యాల గాంభీర్యం ప్రత్యేకత సంతరించుకుందని, ఇది 1965వ సంవత్సరంలో సంగతి చిత్ర నిర్మాణానికి ముందు భారీ ఎత్తున తయారయ్యి భారీ భారీ ఎత్తున విడుదలవుతున్న ఇంగ్లీషు చిత్రాలు ఇతర విదేశీ చిత్రాలను చూచి, వాటిలోనే అసాధారణమైన గంబీర్యత పట్ల ముగ్ధులైన రాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్ నిర్మతలు సుందర్ లాల్ నహతా ,డూండీలు ఇండియాలో కూడా అలాంటి చిత్రానొక దాన్ని తీయాలని సంకల్పించారు. ఇలాంటి చిత్రాలు ఎన్నుకునే ముందు ఇతివృత్తానికి ప్రాధాన్యత ఇస్తారు. ఉదాహరణకు ఇంగ్లీషులో తయారైన "టెన్ కమాండ్ మెంట్స్", "బెన్ హర్" చిత్రాలు అంతటి విజయాన్ని సాధించాయంటే అందు ఇతివృత్తం యొక్క ప్రాముఖ్యతను విస్మరించలేం. బైబిల్ అంశం అందరికీ తెలిసిందే అలాగే భారతదేశంలో ప్రసిద్ధిగాంచింది మహాభారతం అందువల్ల రాజ్యలక్ష్మి ప్రొడక్షన్ వారు ఈ అంశాన్నే చిత్రానికి కథా వస్తువుగా ఎన్నుకున్నారు. ఆనాడే తెలుగు, తమిళంలోనూ ఒకే మారు నిర్మించబడిన ఈ "వీరాభిమన్యు"లో ప్రత్యేక ఆకర్షణలు చాలా ఉన్నాయి. వీరాభిమన్యు నిర్మాణంలో పద్మవ్యూహానికి నాయకుడు అభిమన్యుడే గనక ఈ చిత్రంలో యుద్ధ దృశ్యాలకు ప్రాముఖ్యతను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈ చిత్రంలో నాయకుడి పాత్ర ఎంపిక కోసం పోటీ ఏర్పడింది హరనాథ్, రామకృష్ణ, శోభన్ బాబు ల మధ్య తర్జనభర్జనుల అనంతరం ఎన్టీ రామారావు, వి. మధుసూదన్ రావులు శోభన్ బాబు వైపు మొగ్గు చూపారు. చిత్రా నంతా యుద్ధ దృశ్యాలతో గంభీరంగా భారీ ఎత్తున నిర్మించారు. యుద్ధ దృశ్యాలను వేల చేరి, మహాబలిపురం, పల్లవరం ప్రాంతాల్లో చిత్రీకరించారు. దీనికోసం ప్రత్యేకంగా పాట్నాకు చెందిన "బిజీవా ప్రసాద్" అనే ఏనుగును (20 వేల రూపాయల వ్యయంతో) తెప్పించారు. ఇది గాక మరో ఆరు ఏనుగులను, 70 గుర్రాలను, 80 రథాలను రప్పించారు. నిర్మతలు కొంతకాలం తమ ఇంటి ముందే వీటిని కట్టేసుకున్నారు. యుద్ధ దృశ్యాలకు ఆదివాసులను ప్రత్యేకంగా రప్పించి ఇతరులకు కూడా తర్ఫీదు ఇచ్చారు. విశ్వరూపానికి సంబంధించిన బాగా నంత రంగులలో చిత్రీకరించారు. ఈ విధంగా చిత్రం పూర్తి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోరపల్లి బంగార్రాజు, బల్లంకి శ్రీనివాసరావు, అల్లు నారాయణరావు, ఎన్. వి. ఎన్. శ్రీనివాసరావు, టి రామచంద్రరావు, లైబ్రరీ నరసింహం, ప్రసాదు, మల్లేశ్వర శర్మ, కేతు నాగలక్ష్మి, కృష్ణవేణి ముదురు వారు చిత్రంలోని విశేషాలు తెలిపారు ఈ కార్యక్రమంలో శోభన్ బాబు అభిమానులతో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం వీరాభిమన్యు ఫోటోలతో కూడిన 60 వసంతాల బుక్ లెట్ ను ఈ సందర్భంగా విడుదల చేశారు.

# సింహాచలం శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాదనకు- 36 ఏళ్లు





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 12 :** ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం, భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామివారు దేవస్థానం, సింహాచలంలో ఉత్తరాంధ్ర భక్తుల హృదయంలో నిలిచిన పుణ్యక్షేత్రం. ఇక్కడ శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామివారి కటాక్షంతో సుమారు 36 సంవత్సరాల క్రితం, అన్నిధానాల కంటే అన్నదానం శ్రేష్ఠమని, అందునా భగవంతుడి సాన్నిధ్యంలో భక్తుల ఆకలి తీర్చడంకోసం అన్న ప్రసాదాన్ని అందించడం మరింత పుణ్యమని నమ్మకంతో నిత్యాన్నదాన పథకాన్ని సింహాచలం శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి దేవస్థానములో అమలుచేస్తున్నామన్నారు. 1989 ఆగస్టు 14న తొలిసారి దేవాలయ ఉద్యోగులు రూ.50 వేలు విరాళంగా సమర్పించి, స్వామివారి నిత్యాన్న ప్రసాదానికి శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమానికి అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి జీవీ నరసింహమూర్తివారి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఆనాటి నుండి ఒక మహత్తరమైన యజ్ఞం ఆరంభమైంది. అదే స్వామివారి నిత్య అన్నప్రసాద పథకం. 1989 ఆగస్టు 14న, అప్పటి దేవస్థానం ఉద్యోగులు తమ భక్తి భావంతో తొలి విరాళంగా రూ.50 వేలు సమర్పించారు. ఆ చిన్న విత్తనం కాలక్రమేణా ఒక వటవృక్షం మారింది. భక్తుల ప్రగాఢ విశ్వాసం, కోట్ల రూపాయల విరాళాలు, వాటిపై వచ్చిన వడ్డీతో ఎ ఈ పథకం నిరాటకంగా సాగుతుంది. ప్రతీ రోజూ భక్తుల కడుపు తృప్తిగా నింపే ఈ మహాసేవ, కాల గమనంలో ఎన్నో దశాబ్దాలు దాటింది. రుచి, నాణ్యత, సేవా తపన, ఇవే ఈ పథకానికి గుర్తింపు అయ్యాయి. భక్తులు ఎప్పుడూ సింహాచలం అన్నప్రసాదం గురించి ఒకే మాట చెబుతారు, రుచిగా ఉంది, ప్రేమగా అందిస్తున్నారని అంటున్నారు. ఇటీవలి కాలంలో ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వేంద్ర త్రినాధరావు ఆధ్వర్యంలో, స్వామివారి నిత్యాన్న ప్రసాదం భక్తులకు మరింత తృప్తిని ఇవ్వడంతో విరాళాల ప్రవాహం మరింత వేగం పెరిగింది. ఈ పథకాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఆలయ అనువంశిక ధర్మకర్త కేంద్ర మాజీ మంత్రి గోవా రాష్ట్రం గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు సూచనల మేరకు పరిసరాల పరిశుభ్రత, ఆధ్యాత్మిక వాతావరణం ప్రతిబింబించేలా దృష్టిసారించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి, డిపాజిట్ మొత్తం రూ.36,45,41,720.00 లక్షలు చేరింది. ఇందు పై వచ్చే వడ్డీ 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి గాను. రూ.2,09,33,275 కోట్ల రూపాయలు సమకూర్చబడుతుందని, ఈ వడ్డీతో మాత్రమే స్వామివారి నిత్యాన్న ప్రసాదం పథకం నిరాటంకంగా, విజయవంతంగా కొనసాగుతుందన్నారు. దేవాలయ రికార్డుల ప్రకారం స్వామివారి నిత్య అన్నప్రసాద పథకం ప్రారంభించినప్పటి నుంచి రూ.10 లక్షలు లేదా అంతకు మించి 5 గురు దాతలు రూ.లక్ష లేదా అంతకుమించి విరాళం సమర్పించిన వారు 1217 మంది దాతలు ఉన్నారు. ప్రతీ రోజూ వేలాదిమంది భక్తులు సింహాచలం అన్నప్రసాదాన్ని స్వీకరించి, తమ ఆకలిని, తృప్తిగా నింపుకుంటున్నారు. ఈ ఏడాదిలోనే సుమారు పది లక్షలకు పైగా భక్తులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారని ఆలయం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఈ విజయగాథలో సహాయ కార్యనిర్వాహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణాధికారి పాలూరి నరసింగరావు, సీనియర్ సహాయకులు రేవతి, సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారు. వారి పర్యవేక్షణలో ప్రతి రోజూ రుచికరమైన, శ్రద్ధగా వడ్డించిన అన్నప్రసాదం భక్తుల చేతికి చేరుతోంది. ముఖ్య పర్వదినాలు వైకుంఠ ఏకాదశి, స్వామివారి కల్యాణం, చందనోత్సవం, గిరి పౌర్ణమి వచ్చినప్పుడు, ప్రత్యేకంగా అన్నప్రసాదం ఏర్పాట్లు చేసి, భక్తుల హృదయాలను గెలుచుకుంటున్నారు. 1989లో ప్రారంభమైన ఈ యజ్ఞం, 2025 ఆగస్టు 14 కు ,36 ఏళ్లు పూర్తి చేసుకొని, 37వ వసంతంలోకి అడుగుపెడుతున్న సేవా యజ్ఞం దాతల అచంచలమైన సహకారం, భక్తుల విశ్వాసం, సిబ్బంది శ్రమ, ఈ మూడు కలిసి, సింహాచలం నిత్య అన్నప్రసాదం ఒక శాశ్వతమైన భక్తి చరిత్రగా నిలిచాయి. 36 ఏళ్లుగా నిరాటకంగా కొనసాగుతున్న ఈ మహాసేవలో భాగమైన ప్రతిదాతకు ఆలయం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ను పరిశీలించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 12 :** ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్ట్ లో భాగంగా ఎయిర్పోర్ట్ నుంచి ఎన్.ఏ.డి కొత్త రోడ్ వరకు ప్రతిపాదించిన మూడు మెట్రో రైల్వే స్టేషన్లను ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ల వద్ద పార్కింగ్ స్లాట్లను పెంచాలని, ఎయిర్ పోర్ట్ ప్రయాణికులు వీలుగా ఎయిర్ పోర్ట్ కి దగ్గరలో ఒక స్టేషను మరియు అతి దగ్గరగా ఉండే ఎన్ఏడి కొత్త రోడ్డు, ఒక స్టేషన్ చాలా ముఖ్యమైనవని, వాటి మీద ప్రజలకు ప్రాథమిక అవసరాల నిమిత్తం దీర్ఘకాలిక ప్రతిపాదనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్రో చీఫ్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ యుజెఎం రావు, ప్రాజెక్టు మేనేజర్ వసంత్, ఎయిర్పోర్ట్ ట్రాఫిక్ సీ.ఐ దశరథ్, 90వ కార్పొరేటర్ బొమ్మిడి రవణ, టీడీపీ జిల్లా నాయకులు ఎలమంచిలి ప్రసాద్, 52వ వార్డ్ అధ్యక్షులు వై.తిరుమలరావు, 90వ వార్డ్ అధ్యక్షులు అరుణ్, ఆడారు భాస్కర్, గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంత.





**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 12, పెన్ పవర్.** మండలలో గిరిజన సంక్షేమ ఆశ్రమం బాలికల పాఠశాలలో,మరియు అన్నీ అంగన్వాడి కేంద్రాలలో,పాఠశాలల్లో,కళాశాలలో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నాడు జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ బొత్తాడ.గౌరీ శంకర్ మరియు భద్రగిరి సి.హెచ్.సి హెల్త్ కౌన్సిలర్ పడాల.ప్ర మీల ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రామ్ మాత్రలు మింగించడం జరిగింది.ఈ సందర్భంగా హెల్త్ కౌన్సిలర్ మాట్లాడుతూ,పిల్లలు,కిషోర్ బాలికలు కడుపులోనులిపురుగులు ఉన్నట్లయితే,పోషకాహార లోపంతో పాటు,రక్తహీనత వల్ల నీరసంగా ఉండటం,శరీరక మానసిక ఎదుగుదల లోపం వంటి లక్షణాలు కలిగిఉంటాయని అందువలన ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఈ నులిపురుగులు మాత్రలు పిల్లలకు వేయించడం జరుగుతుందని ఆమె అన్నారు.అనంతరం పిల్లలకు ఆరోగ్య పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి,సర్పంచ్ గౌరీ శంకర్,కౌన్సిలర్ ప్రమీల తో పాటు,ఉప సర్పంచ్ కే.కిషోర్,వార్డు మెంబర్ జె. వెంకటరావు,హెచ్ వి, పి. భారతి.ఎం.ఎల్.హెచ్.పి మౌనిక.ఏ.ఎన్.ఎం సావిత్రి.అంగన్వాడీ సిబ్బంది,ఉపాధ్యాయ సిబ్బంది మరియు ఆశ వర్కర్లు సిహెచ్డబ్ల్యులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





## ఆకస్మిక తనిఖీల్లో భాగంగా రికార్డులు, పెండింగ్ కేసుల పరిశీలన

**అచ్యుతాపురం, పెన్ పవర్, ఆగస్టు 12 :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు అచ్యుతాపురం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, పెండింగ్ కేసుల స్థితిని పరిశీలించారు. పరిశ్రమలలో జరిగే ప్రమాదాలు మరియు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు కంపెనీల్లో సేఫ్టీ ట్రైనింగ్ జరుగుతున్న విధానము మరియు ఏదైనా ప్రమాదాలు జరిగితే త్వరితగతిన సహాయక చర్యలు మరియు స్పందించే విధానంపై సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు డ్రంకెన్ డ్రైవింగ్, అతి వేగం, హెల్మెట్ ధరించకపోవడం, ప్రమాద ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) వద్ద నిబంధనల అమలు వంటి అంశాలపై కఠిన ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలని ఆదేశించారు. నేర నివారణ చర్యలలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల అరికట్టుకు ఆకస్మిక, డైనమిక్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ పరిశీలన, కేసుల పురోగతిపై సూచనలు. నేరాల అరికట్టుకు గస్తీ ముమ్మరం చేయాలని, అనుమానాస్పదంగా సంచరించే వారిని ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ ద్వారా తనిఖీ చేయాలని సూచించారు. శాంతి భద్రతలను కాపాడేందుకు రౌడీ షీటర్లు, చెడు నడవడిక కలిగిన వారిపై ప్రత్యేక నిఘా మరియు వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ప్రోత్సాహం, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్, ఎస్సైలు జి.సుధాకర్, ఎం.వెంకటరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే సాంకేతికతపై పట్టు సాధించాలి





## బెహరా కాలేజ్ ప్రిన్సిపాల్ డా.శ్రీధర్ పట్నాయక్

**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 12 :** చదువుకునే దశలోనే విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని నూతన ఆలోచనలతో సొంతంగా స్టార్టప్ కంపెనీలను పెట్టే స్థాయికి ఎదగాలని బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా. శ్రీధర్ పట్నాయక్ అన్నారు. జీవీఎంసీ 88వ వార్డు, నరవ బెహరా కళాశాల ప్రాంగణంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలల విద్యార్థులకు నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీధర్ పట్నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోజురోజుకు అప్డేట్ అవుతున్న సాంకేతికతపై అవగన పెంచుకోవాలని సూచించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రతినిధులు మాట్లాడుతూ నాలెడ్జ్, నూతన ఆలోచనలు ఎవరి సొత్తు కాదని, ఆలోచన విధానం, కృషి, పట్టుదల ఉంటే



ప్రతీ విద్యార్థి ఏదో ఒక స్టార్టప్ కంపెనీని పెట్టగలరని అన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శివ ప్రసాద్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రతినిధులు మాధురి, దుర్గాప్రసాద్, అమూల్య, శ్రావణ్ కుమార్, ఆనంద్, నూర్జహాన్, భవాని, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ కామేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రారంభించిన సిరసపల్లి నూకరాజు, కేఎన్ఆర్



**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 12:**గంగవరం గ్రామంలో బిజేపి మండల అధ్యక్షుడు పేర్ల అప్పారావు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గరికిన పైడిరాజు అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం మాజీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ మరియు జాతీయ అధ్యక్షుడు నడ్డా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ జిల్లా అధ్యక్షుడు పరశురాం రాజు పిలుపు మేరకు నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల్లో హర్ ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి భారతీయుడు హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొని తన దేశ భక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 13 నుండి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. సెల్ఫీ తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రపరిచి పూలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. అనంతరం జాతీయ జెండా పట్టుకుని వీధుల్లో తిరుగుతూ భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు గిరికి మాధవి ,నాయకులు సురేష్ రెడ్డి,నాయుడు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# సులభతరమైన టెక్నాలజీ వినియోగించు కోవాలి

## ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 12:** సులభతరమైన టెక్నాలజీ వినియోగించు కోవాలి, ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యం లో హ్యూమన్ క్యాపిటల్ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్కూలింగ్ బిల్డింగ్ బ్లాక్స్ అండర్ ది ఓవరాచింగ్ థెం పై జిల్లా స్థాయి వర్కుషాప్ మంగళవారం జిల్లా కలెక్టరెట్ సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన విద్యా వ్యవస్థ 2047 నాటికి ఎలా ఉండాలి అన్న దానిపై ఈ శిక్షణా కార్యక్రమం అన్నారు. 2047లో విద్యా విధానం తీసుకోని రావాలి అన్న అంశాలపై ఐసిడిఎస్, సర్వ శిక్ష, విద్యా శాఖా ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. ఉన్న అవకాశాలను అందరు సద్వినియోగం చేసుకోవాలి, విద్యార్థి లక్ష్యన్ని పరిధిలోకి తీసుకోని వారికి విద్యా బోధన చేయాలన్నారు. అలాగే రానున్న 2047 నాటికీ అనగాన్వాడిలో మార్పులపై పలు సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయు చేయలేనిది ఏమి లేదన్నారు. విద్యార్థులను తీర్చిదిదే భాద్యత ఉపాధ్యాయునిదే అన్నారు. సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు 4నెలలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టానున్నట్లు తెలిపారు. 2028 నాటికీ పిల్లల్లో స్కిల్ పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలు పూర్తి స్థాయిలో




అందుబాటులో ఉండాలని, అలాగే వారికి పౌష్టిక ఆహారం అందజేయాలన్నారు. డ్రాప్ ఔట్లులేకుండా ఉండేందుకు మంచి వాతావరణం, సౌకర్యాలు కల్పించాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సామాన్వయ బాగస్వామ్యం అవసరం అన్నారు. సులభతరమైన టెక్నాలజీ వినియోగించు కోవాలి అందుకు కావలసిన సూచనలు చేయాలన్నారు.

విద్యా అంటే పాఠశాల కాదు ఉపాధ్యాయులే ఎందుకంటె విద్యార్థిలో మోటివేషన్ చేయడానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.

ఈ ఒక్క రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి బ్రాహ్మజీ, సర్వ శిక్ష ఎపిసి స్వామినాయుడు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు క్రాంతి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు ఏ ఐ కోఆర్డినేటర్- భాస్కరరావు, సి ఎం ఓ - జ్ఞాన ప్రకాశ్, ఆల్టర్ నెట్ స్కూల్ కో ఆర్డినేటర్ కుర్మారావు, మండల విద్యాశాఖధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచకర్ల రమేష్ బాబును స్వాగతం పనికి సన్మానించిన గొర్లే వీర వెంకట్



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఆగస్టు 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబును అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లే వీర వెంకట్ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య సారాధ్యంలో గూడె కొత్త వీధి మండలం రింతాడా, మొండిగడ్డ, పెదవలస, సీలేరు పంచాయతీలకు చెందిన అనేకమంది జనసేన పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. వారిని పార్టీలోకి పంచకర్ల రమేష్ బాబు ఆహ్వానించినట్లు వివరించారు. అలాగే చింతపల్లి మరియు జీకే వీధి మండలాల అనేక సమస్యలను ఆయనకు వివరించినట్లు వివరించారు.

## ఎ యూ లోఐక్య విద్యార్థి ఆవిర్భావ దినోత్సవం

- ఉద్యమాలలో అమరులైన విద్యార్థులు వారి త్యాగం మరువలేనిది ఎ యూ లో ఎస్ఎఫ్ఐ పతాక ఆవిష్కరణ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు12:**
ఐక్య విద్యార్థి ఉద్యమం ప్రారంభించి నేటికీ 89 ఏళ్లు కాగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆంధ్ర యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఎ యూ మెయిన్ గేట్ వద్ద ఎస్ఎఫ్ఐ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆంధ్ర యూనివర్సిటీ కార్యదర్శి డి వెంకటరమణ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేక భారతదేశ స్వతంత్రం కోసం 1936లో ఐక్య విద్యార్థి సంఘం ఏర్పడిందని ఈ తరుణంలో విద్యార్థి ఉద్యమాలు నడిచాయని. ఉద్యమాల్లో అనేకమంది విద్యార్థి అమరవీరులు తన ప్రాణాలు సైతం అర్పించారని కొనియాడారు.ఐక్య విద్యార్థి సంగం స్ఫూర్తి తో భవిష్యత్తు లో విద్యారంగ సమస్యలపై , మతోన్మాదానికి వ్యతిరేకంగా , అలాగే ఇతర సమస్యలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాన్ని కొనసాగిస్తాదని తెలిపారు.ఈ ఉద్యమాల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు.కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షులు,ఎస్ఎఫ్ఐ ఏయూ అధ్యక్షురాలు కుసుమాంజలి.ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు కౌశిక్.నరేష్.ఎస్ఎఫ్ఐ ఎ యూ కమిటీ సభ్యులు సోమేశ్ , సంజయ్. నిఖిల్ సూర్య , తులసి.తదితరులు పాల్గొన్నారు.?

# రాంబిల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ






**రాంబిల్లి, పెన్ పవర్, ఆగస్టు 12 :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా రాంబిల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రాంబిల్లి లోని పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాల పట్ల సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ప్రమాదలు సంభవించినప్పుడు (ఎస్.ఓ.పి) స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలను చేపట్టాలన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగించాలని, కొత్త వ్యక్తులు మరియు అనుమానస్పద వ్యక్తుల కదలికల సమాచారం ముందస్తుగా తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సముద్ర స్నానాలు చేసే యువత హెచ్చరికలు జారీ చేయాలని, స్థానిక మత్స్యకారులతో కలసి కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు డ్రంకెన్ డ్రైవింగ్, అతి వేగం, హెల్మెట్ ధరించకపోవడం, ప్రమాద ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) వద్ద నిబంధనల అమలు వంటి అంశాలపై కఠిన ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలని ఆదేశించారు. తరుచు రిపోర్ట్ అవుతున్న నేరాలు గురించి ఆరా తీశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు గూర్చి ఆరా తీశారు. రాత్రి, పగలు గస్తీలను పటిష్టంగా తిరిగేటట్లు చర్యలు చేపట్టి తద్వారా నేరాలు నియంత్రణకు మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు మరియు సమస్యలు గూర్చి ఆరా తీశారు.

జి.ఎం.ఎస్.కే లు అనుసంధానంతో సమస్యాత్మక ప్రాంతాలు మరియు వార్డులలో తరచూ సందర్శించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ తనిఖీలు నిర్వహించిన సమయంలో రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్.నర్సింగరావు, ఎస్సై నాగేంద్ర మరియు సిబ్బంది హాజరయ్యారు.

# చింతపల్లి మండలంలో జెడ్పీ నిధులతో డ్రైన్లు, కమ్యూనిటీ భవనాలు నిర్మాణం

ఎంపిపి కోరాబు అనూషా దేవి

జెడ్పీటీసీపోతురాజుబాలయ్య,





**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 12 :-** చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ ఉరిసింగి, మామిడిపల్లి గ్రామాల్లో సిసి డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. పది లక్షల రూపాయల జెడ్పీ నిధులతో ఈ పనులను జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపిపి కోరాబు అనూషా దేవి, స్థానిక సర్పంచ్ వనగల సోమరత్నంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య మాట్లాడుతూ, గత నాలుగేళ్లలో జెడ్పీ, మండల పరిషత్ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ముఖ్యంగా మంచినీటి సమస్య పరిష్కారానికి నలభైకి పైగా బోర్లు వేయించామని తెలిపారు. సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం వంటి పనులు కూడా విస్తృతంగానిర్వహించామన్నారు. అలాగే చింతపల్లిలో 40 లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా తనూజరాణి సహకారంతో శాంక్షన్ సాధించామని, పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని చెప్పారు. మండలంలోని ఏకలవ్య, ఆశ్రమ పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించగా, పార్లమెంట్ సభ్యురాలు తన నిధులతో వాటిని మంజూరు చేయడానికి హామీ ఇచ్చారని తెలిపారు.నిధులు వెంటనే మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లేపల్లి సుభద్రమ్మ, పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా తనూజ రాణికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శారద, వైస్ సర్పంచ్ పాంగి మోహన్ రావు, జెఇ స్వర్ణలత, వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జల్లి సుధాకర్, రాష్ట్ర రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, వార్డు సభ్యులు భీమరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూములు ఇచ్చిన రైతులకు ఉపాధి కల్పించాలి.



అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,కు వినతి పత్రం.

**అరకులోయ పెన్ పవర్ 12:**అరకులోయ మండలం బొండం మజ్జి వలస ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి భూ సేకరణ అధికారులు రహస్యంగ వచ్చి గ్రామ సభ నిర్వహించకుండా పాఠశాల నిర్మాణానికి భూమి సేకరించారనీ. 16 మంది రైతులు 18.5 ఎకరాలు భూమిని 1986కి పూర్వం నుండి సాగు చేస్తూ 1986లో పాడేరు ఐటీడిఏ వారు ఇచ్చిన జీడీ మొక్కలు పెంచి వాటి ద్వారా వచ్చే ఫలాశయం ఆదాయంతో ఆ భూములను నమ్ముకొని జీవిస్తున్నారనీ. ఆ భూములను 2020-21 సంవత్సరంలో ఏక లవ్య పాఠశాల నిర్మాణానికి భూ సేకరణ నిమిత్తం వచ్చిన అధికారులు రైతులకు ఉపాధి కల్పిస్తామని నమ్మ రైతుల నుండి సంతకాలు తీసుకొని పాఠశాల నిర్మాణానికి తీర్మానం చేయించు కొన్నారనీ. సుమారు 6 సంవత్సరాలు కావస్తున్న భూములు ఇచ్చిన రైతులకు ఎటువంటి ఉపాధి కల్పించ లేదనీ.

ఇటివల రెవిన్యూ అధికారులు కొంతమంది రైతుల పేర్లతో కూడిన లిస్టు కలెక్టర్ ఆఫీస్ నుండి వచ్చిందని సర్వే చేయడానికి వచ్చారనీ. అందులో భూములు లేని రైతుల పేర్లు కూడ ఉన్నాయినీ. భూములు ఇచ్చిన రైతులు 16 మంది ఉంటే 8 మంది రైతుల పేర్లు ఆ జాబితాలో ఉన్నాయినీ. కొంతమంది రాజకీయ నాయకులు గుర్తించి ఇచ్చిన పేర్లు ఆధారంగా వచ్చిన లిస్టు తీసుకొచ్చి సర్వే చేశారనీ. ఏకలవ్య పాఠశాలలో భూములు కోల్పోయిన రైతులతో గ్రామసభ నిర్వహించి అసలైన రైతులకు గుర్తించి ఉపాధి కల్పించాలనీ. 2013 భూసేకర చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలనీ. భూములిచ్చిన రైతుల పిల్లలకు పాఠశాలలో జ్వాయినింగ్ కు అవకాశం కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం ఏకలవ్య పాఠశాల భూ నిర్వసితులతో కలిసి జిల్లా కలెక్టర్ కి. ఆర్ డి ఓకి వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి గత్తుం బుజ్జి బాబు నాయకులు కె రామారావు నిర్వసితులు జి. పరశురామ్ ఎమ్. ఇందోర్ ధనుంజయ్ సుంక్రి పి బుద్దు జి ఆదిమూర్తి ఎస్ అప్పన్న జి బుద్ర ఎస్ దొన్ను జి అప్పలమ్మ జి కేసొబ్ ఎమ్ దొంబు తదితరులు పాల్గొన్నారు.

## అప్పాలుకు పరామర్శించిన ఎమ్మెల్సీ రవిబాబు.



**అరకులోయ పెన్ పవర్ 12:**అనారోగ్యంతో బాధపడుతూన్న వైసీపీ సీనియర్ నేతలు అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలుకు ఎమ్మెల్సీ రవిబాబు మంగళవారం బెంజిపురంలో తన స్వగృహంలో పరామర్శించారు. శెట్టి అప్పాలు వారి సతీమణి వైఎస్ఆర్సీపీ అల్లూరి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ ఎంపిపి, అరకు నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కె.అరుణ కుమారితో అప్పాలు ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు మాజీ ఎంపిటిసి భూర్జ సుందరరావు, మాజీ సర్పంచులు గుడివాడ ప్రకాష్, గొల్లోరి గోపాల్ రావు, పెద్దమజ్జి అర్జున్, గొల్లోరి ప్రసాద్. ఏ ఎం సి డైరెక్టర్ మజ్జి గురు, నాయకులు వంతల బేసు, తామల చిన్నయ్య, సాగర రామారావు, లొక్కొయి సీతారాం, గొల్లోరి పైడన్న, వంతల అప్పన్న, కొర్రా గురుమూర్తి, జన్ని సన్యాసి, పాంగి సింహాద్రి, కొర్రా బాబురావు, కొర్రా ధర్మనాయుడు, అప్పన్న, కిల్లో రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పోక్సోచట్టం, ఆన్లైన్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం

ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 12.**మండలంలో గల జోలపుట్టు పంచాయతీ కేంద్రంలో ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాల విద్యార్థినులకు పోక్సో చట్టం, ఆన్లైన్ నేరాలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ముంచంగిపుట్టు ఎస్ఐ జె రామకృష్ణ తెలిపారు. మహిళలు, బాలికల పై జరిగే నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాలు ఇవ్వవొద్దని సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పెడితే వాటిని ఉపయోగించుకుని నేరగాళ్ళు బ్లాక్ మెయిల్ వంటి నేరాలకు పాల్పడే అవకాశం ఉందని తెలియజేశారు. విద్యార్థినులు సంఘ విద్రోహ శక్తుల బారిన పడకుండా మంచి భవిష్యత్తు కోసం ప్రయత్నం చెయ్యాలని, విద్యపై దృష్టి సారించి ఉన్నత చదువులు చదవాలని సూచించారు.



# అసలైన జాక్ పాట్ చెన్నైదే.. 9 ఐపీఎల్ జట్లను విమర్శించిన డివిలియర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా చిచ్చర పిడుగు డెవాల్డ్ బ్రెవిస్ ఆస్ట్రేలియాపై సునామీ ఇన్నింగ్స్ ఆడాడు. ఆడుతుంది ఆస్ట్రేలియా గడ్డపై అయినా వెనక్కి తగ్గలేదు. మంగళవారం (ఆగస్టు 12) డార్విన్ వేదికగా మర్రారా క్రికెట్ గ్రౌండ్ లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టీ20లో ఆకాశమే హద్దుగా చెలరేగిన ఈ సఫారీ కుర్రాడు ఆకాశమే హద్దుగా చెలరేగి సెంచరీ చేశాడు.మొదట కాస్త ఆచితూచి ఆడిన ఈ సఫారీ 22 ఏళ్ళ కుర్రాడు ఆ తర్వాత ఓ రేంజ్ లో కంగారులపై విరుచుకుపడ్డాడు. 25 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్న బ్రెవిస్.. ఆ తర్వాత మరింత రెచ్చిపోయి 41 బంతుల్లోనే తన అంతర్జాతీయ కెరీర్ లో తొలి సెంచరీ నమోదు చేసుకున్నాడు. ఓవరాల్ గా 56 బంతుల్లో 12 ఫోర్లు, 8సిక్సర్లతో 125 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ సెంచరీతో ప్రపంచానికి తాను ఎంత ప్రమాదకర బ్యాటర్ అనే విషయాన్ని చెప్పాడు.

బ్రెవిస్ ఆటకు ఏబీ డివిలియర్స్ ఫిదా అయ్యాడు. ఈ 22 ఏళ్ళ యువ క్రికెటర్ పై ప్రశంసలు కురిపించాడు. ఈ సఫారీ ఆటగాడిని నిర్లక్ష్యం చేసినందుకు ఐపీఎల్ జట్లను విమర్శించాడు. బ్రెవిస్ తో ఒప్పందం కుదుర్చుకునే సువర్ణావకాశాన్ని 9 ఐపీఎల్ జట్లు కోల్పోయాయని.. ఏ విషయంలో చెన్నై సూపర్ కింగ్స్ చాలా లక్కీ అని డివిలియర్స్ తెలిపాడు. “వేలంలో డెవాల్డ్ బ్రెవిస్‌ను తీసుకోవడానికి ఐపీఎల్ జట్లకు సువర్ణావకాశం వచ్చింది. ఒక్కరు కూడా అతనిపై ఆసక్తి చూపించకుండా బ్రెవిస్ ను మిస్ చేసుకున్నారు. CSK చాలా లక్కీ. బహుశా ఇప్పటివరకు ఇదే అతిపెద్ద మాస్టర్ స్ట్రోక్ కావచ్చు”. అని డివిలియర్స్ తన ఎక్స్ ద్వారా రాసుకొచ్చాడు.

ఐపీఎల్ 18 ఎడిషన్?లో దారుణంగా విఫలమవుతోన్న చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు బ్రెవిస్ వరంలా దొరికాడు. జూనియర్ ఏబీ డివిలియర్స్‌గా

పేరుగాంచిన డెవాల్డ్ బ్రెవిస్ ను చెన్నై సూపర్ కింగ్స్ జట్టు దక్కించుకుంది. మెగా ఆక్షన్ లో ఒక్కరు కూడా ఆసక్తి చూపించకపోయినా చెన్నై ఐపీఎల్ 2025 సీజన్ మధ్యలో తీసుకొని జాక్ పాట్ కొట్టేసింది. చెన్నై జట్టులోకి చేరినప్పటి నుంచి ఈ సఫారీ యువ క్రికెటర్ ఓ రేంజ్ లో చెలరేగి ఆడుతున్నాడు. సూపర్ కింగ్స్ తరపున అద్భుతంగా ఆడి.. అదే ఫామ్ ను అంతర్జాతీయ క్రికెట్ లో కొనసాగిస్తున్నాడు.

# గిల్‌నే వరించిన ఐసీసీ అవార్డు.. స్టోక్స్, ట్రిపుల్ సెంచరీ వీరుడిని ఓడించిన టీమిండియా కెప్టెన్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ అరుదైన ఘనత సాధించాడు. 2025 జూలై నెలకు గానూ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్? అవార్డు గెలుచుకున్నాడు. ఇంగ్లాండ్ తో ఇటీవలే జరిగిన ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో అద్భుతంగా రాణించిన గిల్ ను ఐసీసీ అవార్డు వరించింది. ఈ అవార్డు కోసం నామినీలుగా ఎంపికైన ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్, సౌతాఫ్రికా దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్ ను టీమిండియా టెస్ట్ కెప్టెన్ ఓడించాడు. ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకోవడం గిల్ కెరీర్ లో ఇది నాలుగోసారి. ఫిబ్రవరి 2025, జనవరి 2023, సెప్టెంబర్ 2023లో శుభమాన్ కు ఈ అవార్డు దక్కింది.

జూలై నెలలో గిల్ పెర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. ఈ నెలలో ఆడిన మూడు టెస్టుల్లో 94.50 యావరేజ్ తో 567 పరుగులు చేశాడు.

ఆరు ఇన్నింగ్స్‌లలో ఒక డబుల్ సెంచరీతో పాటు రెండు సెంచరీలు ఉన్నాయి. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ టెస్టులో రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి గిల్ 430 పరుగులు చేయడం విశేషం. సౌతాఫ్రికా ఆల్ రౌండర్ ముల్డర్ జింబాబ్వే పై 367 పరుగులు చేసి ఈ రేస్ లో నిలవగా.. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఇండియాతో జరిగిన టెస్ట్ సిరీస్ లో ఆల్ రౌండ్ షో తో మెప్పించిన అవార్డు సొంతం చేసుకోలేకపోయారు. మెన్స్ క్రికెట్ లో ఎక్కువగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్న ప్లేయర్ గా గిల్ రికార్డ్ సృష్టించాడు. “జూలై నెలకు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ సారి కెప్టెన్‌గా నా తొలి టెస్ట్ సిరీస్‌లో నా పెర్ఫార్మెన్స్ కారణంగా ఈ అవార్డు రావడం గర్వంగా అనిపిస్తోంది. బర్మింగ్‌హామ్‌లో డబుల్ సెంచరీ నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. నా ఇంగ్లాండ్ టూర్ లో ఈ ఇన్నింగ్స్ హైలెట్ గా నిలుస్తుంది”. అని ఐసీసీ మీడియా ప్రకటనలో గిల్ అన్నాడు. మహిళా విభాగంలో ఇంగ్లాండ్ ప్లేయర్ సోఫియా డంక్లీ మహిళా ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకుంది.

# రేకుల షెడ్డు మనస్తత్వం... ధోనీ గురించి రాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు



- ధోని ప్రశాంత స్వభావంపై రాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు
- రాయుడి కోపాన్ని రేకుల షెడ్డుతో పోల్చిన ధోని
- అంపైర్లతో వాదించొద్దని తనకు సలహా ఇచ్చేవాడన్న రాయుడు
- ఓ మ్యాచ్‌లో ధోనీనే మైదానంలోకి వచ్చి అంపైర్లతో వాదించాడని వెల్లడి
- ధోని సారథ్యంలో సీఎస్కే ఐదుసార్లు ఐపీఎల్ విజేత

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోని ప్రశాంత స్వభావం గురించి అందరికీ తెలిసిందే. అయితే, మైదానంలో అతని నాయకత్వ పటిమ, సహచర ఆటగాళ్లతో వ్యవహరించే తీరుపై సీఎస్కే మాజీ ఆటగాడు అంబటి రాయుడు కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. తన కోపాన్ని ఉద్దేశించి ధోని సరదాగా చేసిన ఓ వ్యాఖ్యను రాయుడు గుర్తుచేసుకున్నాడు.ధోని నాయకత్వంలో తన అనుభవాల గురించి మాట్లాడుతూ, “రేకుల షెడ్డు చాలా త్వరగా వేడెక్కినట్లే, నీకు కూడా వెంటనే కోపం వచ్చేస్తుంది,” అని ధోని తనతో చమత్కరించేవాడని రాయుడు వెల్లడించాడు.

తాను కొన్నిసార్లు ఉద్వేగాన్ని అదుపు చేసుకోలేకపోయేవాడినని, అలాంటి సమయాల్లో ధోని తనను హెచ్చరించేవాడని తెలిపాడు. “నువ్వు బ్యాటింగ్‌పైనే దృష్టి పెట్టు. అనవసరంగా చేతులు ఊపొద్దు. నీ వల్ల మనం ఫెయిర్ ప్లే పాయింట్లు కోల్పోవడం నాకు ఇష్టం లేదు” అని ధోని చెప్పేవాడని రాయుడు పేర్కొన్నాడు.అయితే, ఎప్పుడూ శాంతంగా ఉండమని చెప్పే ధోనీనే ఒకసారి తన నియంత్రణ కోల్పోయిన సంఘటనను రాయుడు గుర్తుచేసుకున్నాడు. “ఆసక్తికరంగా, అదే ఏడాది ఓ మ్యాచ్‌లో చెన్నై ఓటమి అంచున ఉన్నప్పుడు, నేను సంయమనం పాటించాను కానీ, ధోనీయే స్వయంగా మైదానంలోకి దూసుకొచ్చి అంపైర్లతో వాదించాడు” అని రాయుడు వివరించాడు

కాగా, ఐపీఎల్ చరిత్రలో ధోని సారథ్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు తిరుగులేని ఖ్యాతిని తెచ్చిపెట్టింది. 2008లో ఫ్రాంచైజీ మొదలైనప్పటి

నుంచి ధోని నాయకత్వంలో సీఎస్కే జట్టు 10 సార్లు ఫైనల్స్‌కు చేరి ఐదు సార్లు ఛాంపియన్ గా నిలిచింది. 2010, 2011, 2018, 2021, 2023 సంవత్సరాల్లో ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇది కాకుండా, 2010, 2014 సంవత్సరాల్లో రెండుసార్లు ఛాంపియన్స్ లీగ్ టీ20 ట్రోఫీలను కూడా గెలుచుకుంది.

# ‘బాహుబలి: ది ఎపిక్’ ఫ్యాన్స్‌లో సందేహాలు

బాహుబలి -1, బాహుబలి -2 రెండు సినిమాలను కలిపి ఒకే సినిమాగా వీక్షించే అవకాశం ఉంటే మీరు థియేటర్‌కి వెళతారా? కట్టప్ప వెన్నుపోటు లాంటి ప్రశ్న ఇది! నిజానికి బాహుబలి కథను ఒకే సినిమాగా తెరపై చూడాలని చాలా మంది ఉత్సాహపడ్డారు. కానీ ఆ కల వారికి ఇప్పటికీ నెరవేరలేదు. ఎట్టకేలకు బాహుబలి -1, బాహుబలి -2 రెండు సినిమాలను మెర్జ్ చేసి ఒకే సినిమాగా వీక్షించేలా 4కే వెర్షన్ ని రెడీ చేసి రిలీజ్ కి సిద్ధం చేసారు. అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం %-%బాహుబలి- ది ఎపిక్%-% పేరుతో విడుదల కానుంది. ఈనెల 14న థియేటర్లలో విడుదలవుతున్న కూలీ లేదా వార్ 2 సినిమాను వీక్షించే ప్రేక్షకులు %-%బాహుబలి: ది ఎపిక్%-% టీజర్- ఫస్ట్ లుక్‌ను వీక్షించే అవకాశం ఉంది. బాహుబలి విడుదలై పదేళ్లు అయిన సందర్భంగా ఇప్పుడు ఒకే వెర్షన్ ని రిలీజ్ చేయడం ద్వారా మరోసారి ప్రజల్లోకి వెళుతున్నామని రాజమౌళి గతంలో తెలిపారు. తాజాగా 31 అక్టోబర్ రిలీజ్ తేదీతో రూపొందించిన స్పెషల్ పోస్టర్ లో ప్రభాస్ వర్సెస్ రానా లుక్ హైలైట్ గా కనిపిస్తోంది. సూర్యవంశపు రాజు బాహుబలి, అతడి సోదరుడైన భళ్లాల దేవుడిని ఈ పోస్టర్ లో చూపించారు. వార్ సమయంలో ఆ ఇద్దరి రౌద్ర రసాన్ని ఆవిష్కరిస్తూ అద్భుతమైన యాక్షన్ ఎపిసోడ్స్ ని రాజమౌళి తెరకెక్కించారు. ఇప్పుడు బాహుబలి- ది ఎపిక్ లో రెండు భాగాల సినిమాను ఒకే చిత్రంగా చూపించాలి గనుక చాలా సన్నివేశాలను తొలగించి ఉంటారని అంతా ఊహిస్తున్నారు.







ఆకుపచ్చ రంగులో ఉన్న రీగల్ రేడియన్స్ నిధి అగర్వాల్ యొక్క ఎత్నిక్ గాంభీర్యం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com